


బుధవారం 16 సెప్టెంబర్ 2026 పేజీలు : 8


# మహిళా సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

అర్హులైన ప్రతి మహిళను ఎస్‌హెచ్‌జీల్లో చేర్చాలి రుణ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా



# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు,

గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆదిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షీ షా తెలిపారు. నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో మంగ ళవారం ఆసిఫాబాద్ ఎమ్మె ల్యే కోవాలక్ష్మి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నూతనంగా నిర్మించి న గ్రామపంచాయతీభవనంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను లాంఛ నంగా ప్రారంభించారు. అనంతరం మరో లబ్ధి దారుడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షే మ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు, అప్రమత్తంగా విధులు నిర్వహించాలి



గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

# బాలన్‌పూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# బంకమట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి**



**మంచిర్యాల, 15 ,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నస్పూర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో కాలనీలో శ్రీ సిద్ధి వినాయక బంకమట్టి మహాగణపతిని వైభవంగా ప్రతిష్ఠించారు. సొసైటీ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీకి చెందిన మహిళలు, నాయకులు, సొసైటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ బంకమట్టి గణపతులను ఏర్పాటు చేసుకుని పూజించాలని కోరారు. బంకమట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నదులు కలుషితం కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రోత్సహించాలని సూచించారు.ప్రకృతి మిత్ర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ పర్యావరణ అథారిటీ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల పర్యావరణ కాలుష్యం రోజురోజుకూ తీవ్రమవుతోందన్నారు. వినాయక చవితి వేడుకల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించాలని పిలుపునిచ్చారు. పూజా కార్యక్రమాల్లో స్టీల్ పాత్రలు, ఆకుదొబ్బలు వంటి పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు పూజా సామగ్రి వినియోగంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, సొసైటీ నాయకులు పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బొడ్డు శ్రావణ్‌కుమార్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, నాగేశ్వరరావు, తిరుపతిరెడ్డి, సునీత, లక్ష్మీ రాజయ్య, మల్లికార్జున్, ఉపాధ్యక్షులు తిరుపతి, ఎన్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. టీఎన్జీవో కాలనీ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సిద్ధి వినాయక బంకమట్టి మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సమస్య చెబితే చాలు.. పరిష్కారమే లక్ష్యం



**మంచిర్యాల, 15 ,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే చాలు.. వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు . మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్ గాంధీనగర్ సినిమా వాడలోని ప్రభుత్వ హైస్కూల్‌కు వెళ్లే రోడ్డు సమస్యను డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్ మంగళవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వ హైస్కూల్‌కు రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు సమస్యను అతి త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

# క్రీడాకారులకు అవసరమైన చేయూత ,సౌకర్యాలకు కృషి

**ప్రాణహిత స్టేడియం మరమ్మతులకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు హామీ**



**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** క్రీడాకారులకు అవసరమైన చేయూత ,సౌకర్యాల కోసం కృషి చేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు . సమస్యను తమ దృష్టికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హామీ ఇచ్చారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌లో ఉన్న ప్రాణహిత స్టేడియం మరమ్మతుల పనులను చేపట్టి, క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచాలని కోరుతూ క్రీడాకారులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టేడియంలో నెలకొన్న సమస్యలు, మరమ్మతులు చేపట్టాల్సిన అవసరాన్ని క్రీడాకారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. క్రీడాకారుల వినతిపై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెంటనే స్పందించి, ప్రాణహిత స్టేడియం సమస్యలను పరిశీలించి అతి త్వరలోనే మరమ్మతుల పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారుల అభివృద్ధికి, వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మంచిర్యాలలో....

**భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు**



**మంచిర్యాల, 15 ,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వినాయక చవితి పర్వదిన వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విద్యార్థినులు, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థులు కళాశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, పూలతో సుందరంగా అలంకరించారు. అనంతరం విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, విద్యార్థినులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ సేవా పథకం--2 (ఎన్ఎస్ఎస్--2) సమన్వయకర్త ఎస్. సత్యరాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సునీత పత్రి, వృక్షశాస్త్ర విభాగాధిపతి ఎ. కవిత, ఆరోగ్య పర్యవేక్షకురాలు డి. లక్ష్మి, కళాశాల విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలుగు చలనచిత్ర, సంగీత రంగాల్లో కొత్త ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నది

**మంచిర్యాల కార్పోరేషన్ మేయర్ ధర్ని మధుకర్**

**దాత్రీ మూవీలో 'కారా కారా' వీడియో సాంగ్ ఘనంగా విడుదల**




**మంచిర్యాల, 15 ,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలుగు చలనచిత్ర, సంగీత రంగాల్లో కొత్త ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంచిర్యాల కార్పోరేషన్ మేయర్ ధర్ని మధుకర్ అన్నారు . మంచిర్యాల పట్టణంలో దాత్రీ చిత్రంలోని 'కారా కారా' వీడియో పాటను ఘనంగా విడుదల చేశారు. మంచిర్యాల కార్పోరేషన్ మేయర్ ధర్ని మధుకర్ చేతుల మీదుగా ఈ పాటను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మేయర్ దార్ని మధుకర్ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు . తెలుగు చలనచిత్ర, సంగీత రంగాల్లో కొత్త ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. 'కారా కారా' పాట ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి స్పందన పొందాలని ఆకాంక్షించారు. పాటకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రేక్షకులు పాటను యూట్యూబ్‌లో వీక్షించి, లైక్, షేర్ చేసి చిత్ర బృందాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత్రీ చిత్ర కథానాయకుడు లక్కీ వెంకట్, నటులు ఉప్పులేటి రవి, మిట్టపల్లి సురేందర్, ఆకుల లక్ష్మణ్‌తో పాటు అభిమానులు, చిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెరక సంఘం అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేయూత

## పెరక సంఘం భవన నిర్మాణానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం

**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** పెరక సంఘం అభివృద్ధికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేయూత అందించారు. మంచిర్యాల జిల్లా పెరక సంఘం భవన నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు చేయడంతో సంఘం నాయకులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా పెరక సంఘం నాయకులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును శాలువాతో సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. పెరక సంఘం అభివృద్ధికి ఎమ్మెల్యే అందించిన సహకారం పట్ల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా సంఘం కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల జిల్లా పెరక సంఘం అధ్యక్షులు బొద్దు శంకర్, పెరక ట్రస్ట్ బీఆర్ లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు బొద్దు తిరుపతి, డాక్టర్లు బొద్దు రఘునందన్, ముత్తినేని అనిల్ కుమార్, పెరక జిల్లా నాయకులు



మానయ్య, చుంచు సదానందం, గూడ గోపి, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, లక్సెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, మంచిర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయలింగు, మంచిర్యాల జిల్లా ఓబీసీ చైర్మన్ వొడ్డె రాజమౌళి, ఆర్జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దం త్రిమూర్తి, ఆత్మ కమిటీ చైర్మన్ సింగతి మురళి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రారంభించిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా చూడాలని, ప్రజల కష్టాలను తొలగించి వారి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజల మధ్య నెలకొన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పోలీస్ శాఖ సూచనల మేరకు ఆయా వినాయక మండపాల



నిర్వాహకులు, యువత తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో నేటి నుంచి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని సీపీ కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో అదనపు డీసీపీ పరిపాలన కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు తిరుపతి, సంఘం సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ కల్పించిన వజ్రాయుధం ఓటు హక్కు

మున్సిపల్ వైస్ చైర్మన్ యం.డి. అహ్మద్

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** ప్రపంచ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ యం.డి. అహ్మద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలే పాలకులు.. ప్రజలే నిర్ణేతలని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కు ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి పౌరుడు తన ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు.



కులం, మతం, ప్రాంతం, ఆర్థిక స్థితిగతులకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రజాస్వామ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు 100 స్టీల్ ప్లేట్లు విరాళం



**దండేపల్లి సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజన వసతి కోసం మాజీ ఎం.పి.టి.సి సభ్యులు గడిపెల్లి సత్యం, గడిపెల్లి లచ్చన్న ఉదారత చాటుకున్నారు. తమ తల్లిదండ్రులు రాజవ్వ, ఇందయ్యల జ్ఞాపకార్థం రూ. 5,000 విలువైన 100 స్టీల్ ప్లేట్లను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ ప్లేట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగర్స్ రాజేశ్వరరావుకు దాతలు మంగళవారం స్వయంగా అప్పగించారు. తల్లిదండ్రుల స్మారకార్థం విద్యార్థుల సౌకర్యార్థం ప్లేట్లను అందజేసిన దాతలను హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అప్పల మనోహర్,,ఎన్ శ్రీనివాస్, పాత రమేష్, ఎన్ రవీందర్, జి రామ్ మోహన్ రావు, సిహెచ్ రమేష్,శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో హౌసింగ్ కాలనీ శ్రీ సిద్ధి వినాయక మండలి వద్ద మహా అన్నదానం



**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నస్పూర్‌లోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద మంగళవారం మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. శ్రీమతి అయిత తులసి బాయి, కీ.శే. రాజయ్య దంపతుల కుటుంబ సభ్యులు, వారి కుమారుడు శ్రీమతి, అయిత ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, శ్రీ సిద్ధి వినాయకుని సన్నిధిలో మహా అన్నదానం నిర్వహించిన అయిత తులసి బాయి, అయిత ప్రసాద్ దంపతులకు వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. టీఎన్జీవో హౌసింగ్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిరోజూ మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం అల్పాహారం దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మహా అన్నదానానికి సహకరించిన శ్రీమతి అయిత తులసి బాయి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, సొసైటీ నాయకులు పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బొద్దు శ్రావణ్ కుమార్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, నాగేశ్వరరావు, గుండేటి యోగేశ్వర్, తిరుపతి రెడ్డి, సునీత, రాజేందర్, టి. తిరుపతి, ఎన్. సత్యనారాయణ తదితరులు, టీఎన్జీవో కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు**

**ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాలలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు**



**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు సూచించారు. ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాలలో భారతరత్న సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్, సాగునీటి రంగం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధికి చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు, దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంజినీర్స్ డే సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా కార్యక్రమాలను నిర్వహించారు.

## హమార ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలి.



**జన్నారం,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)** అంబేద్కర్ గౌరవాన్ని కించపరిచే విధంగా కల్పిత నాయకుడు అంబేద్కర్ అని పుస్తకం రాసిన హమార ప్రసాద్ ను అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జన్నారం మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా పుస్తకం రాసిన హమార ప్రసాద్ ను ప్రభుత్వం తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్ మాలమహానాడు మండల అధ్యక్షులు దాముక కరుణాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోనె ప్రభాకర్ మాదిగ, జిల్లా నాయకులు ప్రభుదాస్, సర్పంచుల ఫోరం మాజీ మండల కన్వీనర్ జాడి గంగాధర్, ఎం ఎస్ పి మండలం అధ్యక్షులు విజయ్, అంబేద్కర్ సంఘం మండల నాయకులు రత్నం మాణిక్యం, దుమ్మల ప్రవీణ్ ,జనుగురు మల్లయ్య, దుమల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హేమంత్ చారి



**జన్నారం,సెప్టెంబర్15 (ప్రజాజ్యోతి)** మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన హేమంత్ చారి తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి రాష్ట్ర చైర్మన్ నవీన్ పెట్టం నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హేమంత్ చారి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి మరోసారి ప్రభుత్వం ఏర్పడేందుకు కృషి చేస్తానన్నారు.నాపై నమ్మకం ఉంచి కార్యదర్శి నుండి ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి కల్పించిన చైర్మన్ నవీన్ పెట్టం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## మంచిర్యాలలోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో

**మంచిర్యాలలో 62 ఉద్యోగాలకు జాబ్‌మేళా**

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**




**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 17న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు. గురువారం ఉదయం 10.30 గంటలకు మంచిర్యాలలోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో ఉన్న మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ జాబ్‌మేళాలో అపోలో ఫార్మసీ సంస్థలో మొత్తం 62 ఉద్యోగ ఖాళీలకు అభ్యర్థుల ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో 18 ఫార్మసిస్ట్, 12 ట్రైనీ ఫార్మసిస్ట్, 20 ఫార్మసీ అసిస్టెంట్, 12 రిటైల్ ట్రైనీ అసోసియేట్స్ పోస్టులు ఉన్నాయి. ఫార్మసిస్ట్ పోస్టులకు ఎం/బి/డి ఫార్మసీతో పాటు పీసీఐ గుర్తింపు కలిగిన వారు, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల పురుషులు, మహిళలు అర్హులు. ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు పీసీఐ లేకుండా ఎం/బి/డి ఫార్మసీ విద్యార్హత కలిగిన 18--35 ఏళ్ల పురుషులు అర్హులు. ఫార్మసీ అసిస్టెంట్ పోస్టులకు ఎస్ఎస్సీ, ఆపై విద్యార్హత కలిగిన 18--35 ఏళ్ల పురుషులు, రిటైల్ ట్రైనీ అసోసియేట్స్ పోస్టులకు ఎస్ఎస్సీ, ఆపై విద్యార్హత కలిగిన 18--26 ఏళ్ల పురుషులు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువ పత్రాలతో జాబ్‌మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి సూచించారు. మరిన్ని వివరాలకు 7207917714, 9177962210, 9705820030 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.

## మల్యాల గిరిజన గ్రామంలో వైద్య శిబిరం



**జన్నారం,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)**జన్నారం మండలం మల్యాల గిరిజన గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉమా శ్రీ ఆదేశానుసారం మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసి వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ చర్యల గురించి నీరు నిలువ ఉండకుండా చూడడానికి మరియు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులకు తెలియజేసి డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నవనీల, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఏఎన్ఎం పద్మ, పంచాయతీ కార్యదర్శి కలీం, ఆశా కార్యకర్త తిరుమల గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల విద్యార్థులకు అదిరా ఆనంద్ చారిటబుల్ ట్రస్ట్ అన్నదానం





**మందమర్రి టౌన్: సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** మందమర్రి పట్టణంలోని మనోవికాస హైస్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న మానసిక వికలాంగుల విద్యార్థులకు అదిరా ఆనంద్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుంగపిండి ఆనంద్ మనవరాలు అదిరా మొదటి పుట్టినరోజు సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు.ట్రస్ట్ చైర్మన్ తుంగపిండి ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన వితరణ చేశారు. వారి పట్ల ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా తుంగపిండి ఆనంద్ మాట్లాడుతూ, సమాజంలోని పేదలు, వృద్ధులు, మానసిక వికలాంగులు, దివ్యాంగులు మరియు ఇతర అవసరాల్లో ఉన్న వారికి అండగా నిలవడమే అదిరా ఆనంద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, నిరుపేదలకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ట్రస్ట్ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ గొడిగి సంజయ్, తుంగపిండి శంకర్, దాసరి రాజనర్సు, వెంకటేష్, తుంగపిండి మహేందర్, కనకం రవి, పాత వీరస్వామి,రఘు, పోలు కుమారస్వామి, కర్ణాకర్, కుంబులు, పాత్రికేయులు రమేష్, రవి, గాండ్ల సంజీవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు తమ అభినందనలు తెలిపారు. అన్నదాన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు భోజనం అందించడంతో పాటు, వారితో కొంత సమయం గడిపి ఆప్యాయతను పంచుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# బొగ్గు కార్మికులకు ప్రతి ఏడాది చెల్లించే ‘ పీఎల్ఆర్’ బొనంజా పై “ ప్రజా జ్యోతి” లో ప్రత్యేక కథనం.......!!!!

## ఈ దఫా పీఎల్ఆర్ ఎంత పెరగనుంది?

## దీపావళి బోనస్‌పై గంపెడు ఆశలు.. సింగరేణి కార్మికుల్లో ఉత్కంఠ

## రూ.1.11 లక్షల నుంచి రూ.1.13 లక్షల వరకు వస్తుందా?..ఇంకా ఎక్కవ వస్తుందా..?

**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ప్రతి ఏడాది పీఎల్ఆర్ (పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్) బోనస్ కోసం బొగ్గు కార్మికులు ఆశగా ఎదురుచూడడం ఆనవాయితీగా మారింది. ఏడాది పొడవునా గనుల్లో కష్టపడి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు కృషి చేసే కార్మికులు.. పండుగ వేళ అందే పీఎల్ఆర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రావాల్సిన పీఎల్ఆర్ బోనస్ ఎంత? ఈ దఫా ఎంత పెరుగుతుంది? ఎప్పుడు ప్రకటిస్తారు? అనే అంశాలు ప్రస్తుతం సింగరేణి కార్మిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారా యి. దేశంలో బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న లిసింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లితో పాటు కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐ ఎల్) పరిధిలోని ఈసీఎల్, బీసీ సీఎల్, సీసీఎల్, డబ్ల్యూసీఎల్, ఎస్ఈసీఎల్, ఎన్‌సీఎల్, ఎం సీఎల్ తదితర బొగ్గు సంస్థ ల్లో పనిచేస్తున్న కార్మికులు సైతం పీఎల్ఆర్ ప్రకటనపై ఆసక్తిగా దృష్టి సారిస్తున్నారు

**ఏడాది శ్రమకు పండుగ కానుక....**

ఎండా, వానా, పగలు, రాత్రి అనే తేడా లేకుండా గనుల్లో విధులు నిర్వహిస్తూ సంస్థల ఉత్పత్తి లక్ష్యాల సాధనలో బొగ్గు కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారు. సంస్థల ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో కార్మికుల శ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందుకే ఏడాది పొడవునా చేసిన కష్టానికి గుర్తింపుగా పండుగ సమయంలో అందే పీఎల్ఆర్‌ను కార్మికులు ప్రత్యేకంగా భావిస్తున్నారు.

**గత ఐదేళ్లుగా పెరుగుతూ....**

గత ఐదేళ్ల పీఎల్ఆర్ మొత్తాలను పరిశీలిస్తే ప్రతి ఏడాది పెరుగుదల నమోదైంది. 2020--21లో రూ.72,500, 2021--22లో రూ.76,500 (పెరుగుదల 4 వేలు ) , 2022--23లో రూ.85,000, (పెరుగుదల 8 వేల 500) , 2023--24లో రూ.93,750 (పెరుగుదల 8 వేల 750 ) , 2024--25 లో రూ.1,03,000 (పెరుగుదల 9 వేల 250 ) చొప్పున పెంచి పీఎల్ఆర్ చెల్లించారు. 2020--21 నుంచి 2024--25 వరకు వివరాల ప్రకారం చుస్తే రూ.72,500 నుంచి రూ.1.03 లక్షలకు చేరిన పీఎల్ఆర్.. ఈసారి కూడా గత మొత్తాన్ని మించుతుందని బొగ్గు గని కార్మికులు ఆశిస్తున్నారు. గత పెరుగుదల ధోరణిని పరిగణనలోకి తీసుకుంటే రూ.1,11 లక్షల నుంచి రూ.1.12 లక్షల వరకు లేదా అదనంగా మరో రూ. 500 చేర్చి రూ.1 లక్ష 12 వేల 500 లేదా మరింత కూడా పెరిగి పీఎల్ఆర్ వచ్చే అవకాశం ఉందన్న అంచనాలు కార్మిక వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే తుది మొత్తం అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది.

**సింగరేణిలో దీపావళి.. ఇతర సంస్థల్లో దసరా............**

సింగరేణిలో దీపావళి సందర్భంగా పీఎల్ఆర్ చెల్లించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా పరిధిలోని పలు బొగ్గు సంస్థల్లో దసరా పండుగ ( ఈ ఏడాది దసరా పండుగ అక్టోబర్,20) కాగా , సింగరేణి లో దీపావళి ( నవంబర్ , 8) గా ఉన్నాయి . ఈ సందర్భంగా పీఎల్ఆర్ చెల్లింపు పండుగలకు వారం లేదా మూడు , నాలుగు రోజుల ముందు బొగ్గు సంస్థలు కార్మికుల బ్యాంకు ల ఖాతాల్లో జమ చేయడం జరుగు తుంది.దీంతో పండుగకు ముందు అందే ఈ బోనస్ కార్మిక కుటుం బాలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుంది. పిల్లల చదువులు, వైద్యం, నిత్యావసరాలు, పండుగ ఖర్చులు, కుటుంబ అవసరాలకు పీఎల్ఆర్ కొంత ఆర్థిక ఊరటనిస్తుందని కార్మికులు చెబుతున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల నేపథ్యంలో గతంతో పోలిస్తే మెరుగైన బోనస్ ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.






**దేశవ్యాప్తంగా కార్మికుల చూపు పీఎల్ఆర్‌పైనే.............**

సింగరేణితో పాటు కోల్ ఇండియా అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న బొగ్గు కార్మికులకు పీఎల్ఆర్ ఎంతో కీలకం. సంస్థల ఉత్పత్తి, ఉత్పాదకత, ఆర్థిక ఫలితాల్లో కార్మికుల భాగస్వామ్యాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన మొత్తాన్ని ప్రకటించాలని కార్మికులు కోరుతున్నారు.

**జాతీయ సంఘాల పట్టు ఎంత?...పీఎల్ఆర్ పెంపుపై అక్టోబర్‌లో కీలక చర్చలు....**

కోల్ ఇండియా యాజమాన్యంతో పాటు కోల్ ఇండియా పరిధిలోని వివిధ బొగ్గు సంస్థల యాజమాన్యాలు, జాతీయ కార్మిక సంఘాలైన బీఎంఎస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ ప్రతినిధుల మధ్య పీఎల్ఆర్ పెంపుపై కీలక చర్చలు జరగనున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు అక్టోబర్ 3 లేదా 4 తేదీల్లో ఈ అంశంపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి ఏడాది పీఎల్ఆర్ పెంపు విషయంలో జాతీయ కార్మిక సంఘాల పాత్ర అత్యంత కీలకంగా ఉంటుంది. కార్మికుల తరఫున యాజమాన్యంతో చర్చలు జరిపి, బొగ్గు గని కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు లభించేలా పీఎల్ఆర్‌ను పెంచే విషయంలో జాతీయ సంఘాలు ఎంత మేరకు పట్టుపడతాయన్నది ఆసక్తికరంగా మారింది. బొగ్గు గనుల్లో ఎండా, వానా లెక్కచేయకుండా ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు కృషి చేస్తున్న కార్మికులు, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈసారి పీఎల్ఆర్‌ను గణనీయంగా పెంచాలని కార్మిక వర్గాలు ఆశిస్తున్నాయి. పండుగల సమయంలో కుటుంబాలతో కలిసి సంతోషంగా, ఆనందంగా గడిపేందుకు పీఎల్ఆర్ ఎంతో ఉపయోగపడుతుందని కార్మికులు భావిస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల విద్య, వైద్యం, కుటుంబ అవసరాలు వంటి ఖర్చుల నేపథ్యంలో పీఎల్ఆర్ మొత్తంపై కార్మికుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. అందుకే రూ.1.11 లక్షల నుంచి రూ.1.13 లక్షల వరకు అంతకంటే ఎక్కువగా పీఎల్ఆర్ పెరగాలనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. అయితే తుది మొత్తంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అక్టోబర్‌లో జరగనున్న చర్చల్లో జాతీయ కార్మిక సంఘాలు ఎంత మేరకు పట్టుపడతాయి? కోల్ ఇండియా యాజమాన్యంతో పాటు వివిధ బొగ్గు సంస్థల యాజమాన్యాలను కార్మికులకు అనుకూలంగా ఎంత మేరకు ఒప్పించగలుగుతాయి? అన్నది వేచి చూడాల్సిందే. దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో ఈసారి పీఎల్ఆర్ చర్చలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కార్మికుల ఆశలు, జాతీయ సంఘాల పట్టుదల, యాజమాన్యాల నిర్ణయం కలిసొచ్చి ఈసారి పీఎల్ఆర్ ఎంత మేరకు పెరుగుతుందో త్వరలోనే తేలనుంది.

**ఎంత వస్తుంది? ఎప్పుడు వస్తుంది?**

ప్రస్తుతం సింగరేణి కార్మికుల్లో ప్రధానంగా రెండు ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ దఫా పీఎల్ఆర్ ఎంత పెరగనుంది? ఎప్పుడు ఖాతాల్లో జమ కానుంది? అన్నదానిపైనే అందరి దృష్టి ఉంది. గత ఏడాది రూ.1.03 లక్షలు అందుకున్న నేపథ్యంలో ఈసారి రూ.1.10 లక్షలు దాటుతుందని, మరింత పెరిగితే రూ.1.13 లక్షల వరకు చేరుతుందని కూడ కార్మికులు ఆశిస్తున్నారు. సంస్థ సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాలు, కార్మికుల శ్రమను పరిగణనలోకి తీసుకుని 2025--26 ఆర్థిక సంవత్సరానికి పీఎల్ఆర్‌పై త్వరగా స్పష్టత ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. దీపావళి సమీపిస్తున్న వేళ.. “ఈ దఫా పీఎల్ఆర్ ఎంత?” అన్న ఉత్కంఠ సింగరేణి కార్మికుల్లో నెలకొంది. రూ.1.10 లక్షలు దాటుతుందా? రూ.1.12 నుంచి రూ.1.13 లక్షలకు చేరుతుందా? ఇంకా ఎక్కువ పెరుగుతుందా..? అన్న ఆశతో కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఐతే అధికారిక ప్రకటనతోనే ఈ అంశం పై ఉత్కంఠకు తెరపడనుంది.

# రోగి భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్

**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** ప్రపంచ రోగి భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంతో పాటు మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వైద్య సిబ్బంది, ఆశా ఆరోగ్య కార్యకర్తలు, రోగులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుంచి 20వ తేదీ వరకు ప్రపంచ రోగి భద్రత దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, బస్తీ దవాఖానాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు రోగి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అసంక్రమణ వ్యాధులను తొందరగా గుర్తించడం, వ్యాధి నిర్ధారణ అనంతరం వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం, రోజువారీగా వినియోగించే మందుల వివరాలను తెలుసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోగికి సరైన వైద్యం అందించడంతో పాటు భద్రత, సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆశా ఆరోగ్య కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, సూపర్‌వైజర్లు, వైద్యులు తమ తమ ఆరోగ్య కేంద్రాలకు అనారోగ్యంతో వచ్చే వారికి సత్వరమే స్పందించి, అవసరమైన పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల్లో కూర్చునేందుకు సౌకర్యం, మంచినీరు, గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక సదుపాయాలు, స్ట్రెచర్లు, వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో రోగులను సకాలంలో తరలించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. ప్రజలు కూడా రోగిని ఒంటరిగా ఆసుపత్రికి పంపకుండా వారి బంధువులు వెంట ఉండేలా చూసుకోవాలని, వైద్యులు సూచించిన సలహాలను తప్పనిసరిగా పాటిస్తూ, సూచించిన విధంగా మందులు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ రషీద్, సీహెచ్ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, పుట్ట సత్తయ్య, డీపీఓ ప్రశాంతి, రాజ్‌కుమార్, నీలిమతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, రోగులతో కలిసి రోగి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్వర్లు, సీనియర్ నర్సింగ్ అధికారి కవిత, ఆరోగ్య కార్యకర్తలు వెంకట్, సునీల్, ఆశా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దండేపల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

**దండేపల్లి, సెప్టెంబరు 15(ప్రజాజ్యోతి):** దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ నరేందర్ రాథోడ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలను, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మందుల నిల్వ గిడ్డంగిని తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ.. 'ఈ-ఔషధి' ద్వారా మందుల నిల్వలు, వ్యయం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గడువు ముగియడానికి దగ్గరగా ఉన్న మందులను వెంటనే రోగులకు పంపిణీ చేయాలని సూచించారు. పాముకాటు, కుక్కకాటు నివారణ మందులతో పాటు చిన్నపిల్లల వ్యాక్సిన్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ మార్పుల దృష్ట్యా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీల సహకారంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, వారంలో రెండు రోజులు 'డ్రై డే' పాటించాలని సూచించారు. 30 ఏళ్లు దాటిన వారందరికీ అసంక్రమణ (దీర్ఘకాలిక) వ్యాధుల పరీక్షలు నిర్వహించి సకాలంలో మందులు అందజేయాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ సత్వర వైద్య సేవలు అందించాలని, తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా నిర్వహించే రక్త పరీక్షల నివేదికలను రోగులకు త్వరితగతిన అందజేయాలని స్పష్టం చేశారు. ప్రపంచ రోగి భద్రత వారోత్సవాల సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది రోగుల భద్రతపై అవగాహన కల్పించాలని, గిరిజన ప్రాంతాలు, ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. మాతా శిశు సంరక్షణ, టీకాల పంపిణీ, క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు, పౌష్టికాహార పంపిణీపై జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు విస్తృత ప్రచారం కల్పించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. పీహెచ్‌సీ పరిధిలోని ఉపకేంద్రాల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐసీడీఎస్, పంచాయతీరాజ్, విద్యాశాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.



## గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారు.

**జన్నారం, సెప్టెంబర్15(ప్రజాజ్యోతి)** గిరిజనుల సంక్షేమము, అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ పార్టీ ఎస్టి సెల్ మండల నాయకులు రాములు నాయక్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆదివాసి, గిరిజన నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఆదివాసి గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా తండాలు, గూడాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక గుర్తింపు కల్పించిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే ఆదివాసి గిరిజనులకు 10% రిజర్వేషన్ కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసి గిరిజనులకు సరైన న్యాయం జరగడం లేదని, 10% రిజర్వేషన్ కూడా సమర్థవంతంగా అమలు చేయడం లేదని నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గిరిజనుల హక్కులను కాపాడి, 10% రిజర్వేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసి గిరిజనులకు చేసిన మేలుకు కృతజ్ఞతగా ఈనెల 17వ తేదీన జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ ఆదివాసి గిరిజన నాయకులు పాలాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆదివాసి గిరిజన నాయకులు, కామన్ పెల్లి ఉప సర్పంచ్ తేజావత్ భరత్ నాయక్, బాధవత్ సాయికిరణ్, నాగవత్ రవీందర్, లకావత్ బన్సీలాల్, లావుడ్య రాజు, భూక్య శ్రీనివాస్, బాణావత్ తిరుపతి, రాథోడ్ గోపాల్, బాణావత్ లాలు, భూక్యా తిరుపతి, భూక్యా నాగేష్, లకావత్ ప్రకాష్, బాణావత్ గణపతి తదితరులు పాల్గొన్నారు...



# సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసింది

## కోల్‌ఇండియా తరహాలో అన్ని జేబీసీసీఐ సంఘాలకు సమాన అవకాశం కల్పించాలి

## తదుపరి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలి

## ఏబీకేఎంఎస్ (బీఎంఎస్) కార్యదర్శి పి. మాధవ నాయక్




**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు పొందిన, ప్రాతినిధ్య సంఘం కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో తదుపరి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు జేబీసీసీఐలో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని కార్మిక సంఘాలకు కోల్‌ఇండియా తరహాలో సమాన అవకాశాలు, సమాన హోదా కల్పించాలని ఏబీకేఎంఎస్ (బీఎంఎస్) కార్యదర్శి పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ), సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు జీఎం, పర్సనల్ (ఐఆర్ అండ్ పీఎం) ద్వారా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) ప్రతినిధులు అధికారికంగా రిప్రజెంటేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసిన తరువాత కూడా ఏదైనా ఒక సంఘానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సముచితం కాదన్నారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంలో జేబీసీసీఐలో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని సంఘాలకు సమాన అవకాశాలు కల్పించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా ఉంటుందన్నారు. కోల్‌ఇండియాలో అనుసరిస్తున్న విధానాన్ని సింగరేణిలో కూడా అమలు చేసి, గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు జేబీసీసీఐలో ప్రాతినిధ్యం వహిస్తున్న అన్ని సంఘాలను అధికారిక సమావేశాలు, చర్చలు, భద్రత, సంక్షేమం, సీపీఆర్ఎంఎస్--ఎన్‌ఈతో పాటు కార్మిక సంక్షేమానికి సంబంధించిన ఇతర సమావేశాలకు సమానంగా ఆహ్వానించాలని ఆయన కోరారు. గుర్తింపు సంఘం పదవీకాలం ముగిసిన తరువాత కార్మికుల సమస్యలపై మాట్లాడే హక్కు ఒక్క సంఘానికే పరిమితం కాకూడదని మాధవ నాయక్ అన్నారు. జేబీసీసీఐలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి సంఘానికీ కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం సమాన అవకాశం కల్పించాలన్నారు. గతంలో కూడా ఎన్నికలు జరిగే వరకు ఇటువంటి విధానాన్ని అనుసరించినందున, అదే ప్రజాస్వామ్య పద్ధతిని వెంటనే అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, కార్మికుల సంక్షేమం, భద్రత, వైద్య సదుపాయాలు, పెన్షన్ తదితర అంశాలపై బీఎంఎస్ నిరంతరం కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు. అందువల్ల తదుపరి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే వరకు అన్ని జేబీసీసీఐ సంఘాలను సమానంగా పరిగణించి అధికారిక చర్చల్లో భాగస్వాములను చేయడం న్యాయసమ్మతమైన నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జి.వి. కృష్ణారెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ టి.ఎస్. పవన్ కుమార్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు బి. రామ్ సింగ్, కార్పొరేట్ యూనియన్ నాయకులు అశోక్ కుమార్, బాలకృష్ణ, ఠాగూర్, విద్యానాథ్, లవయ్య, ఫణీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

## సెప్టెంబర్ 17 నుంచి తీన్మార్ మల్లన్న మహా పాదయాత్ర

## మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ

**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** బహుజనుల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న సెప్టెంబర్ 17న గోల్కొండ కోట నుంచి మహా పాదయాత్రను ప్రారంభించనున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ మంగళవారం తెలిపారు. తెలంగాణలోని బహుజన ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, సామాజిక--రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడం, ప్రజలకు అండగా నిలవడం ఈ మహా పాదయాత్ర ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గడప గడపకు వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారానికి కృషి చేయడమే పాదయాత్ర లక్ష్యమన్నారు. బహుజనుల్లో ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు యాత్ర దోహదపడుతుందని తెలిపారు. యువత, విద్యార్థులను సామాజిక, రాజకీయ ప్రక్రియలో భాగస్వాములను చేయడంతో పాటు మేధావులు, బీసీ సంఘాల నాయకులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజలను ఐక్యంగా కదిలించే దిశగా మహా పాదయాత్ర కొనసాగుతుందని మహేష్ వర్మ వివరించారు. తెలంగాణలోని అన్ని జిల్లాల మీదుగా ప్రజల ఆశీర్వాదంతో యాత్ర కొనసాగిస్తూ, గోల్కొండ కోట నుంచి కాకతీయుల కోట అయిన వరంగల్ వరకు పాదయాత్ర సాగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మేధావులు, బీసీ సంఘాల నాయకులు, యువత, విద్యార్థులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజలు స్వచ్ఛందంగా మహా పాదయాత్రలో భాగస్వాములు కావాలని మహేష్ వర్మ పిలుపునిచ్చారు.




"బహుజనుల ఆత్మగౌరవం కోసం.. సామాజిక న్యాయం కోసం.. ప్రజల హక్కుల కోసం.. రాజ్యాధికార సాధన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. బహుజనుల రాజ్యాధికారమే మా లక్ష్యం.. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం" అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ స్పష్టం చేశారు.

## ప్రభుత్వం వెంటనే 1/70 గిరిజన చట్టాన్ని రద్దు చేయాలి.

--తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు సూర్ పటేల్

**లక్సెట్టిపేట, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం వెంటనే 1/70 గిరిజన చట్టాన్ని రద్దు చేయాలని ఆదివాసీ తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు జూగునాక సూర్ పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఛలో ఐటీడీఏ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.... నేడు ఉట్నూర్ లో నిర్వహించనున్న ఛలో ఐటీడీఏ ఆదివాసీ మార్చ్ కు పెద్ద ఎత్తున ఆదివాసీలు తరలి రావాలని కోరారు. లంబాడాలను ఎస్టీ హోదాను నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్య నేటికి పరిష్కారానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. గిరిజన గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని వాపోయారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల సమయంలోనే ఆదివాసీలు దేశానికి మూల వాసులని పొగడటం ఆ తర్వాత ప్రభుత్వాలు మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తలమల నుంచి లక్సెట్టిపేటకు రావడానికి రోడ్డు సౌకర్యం సక్రమంగా లేదని, వర్షానికి బురదలో ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ప్రభుత్వం తమ న్యాయమైన హక్కులను నెరవేర్చడం లేదన్నారు. ఆదివాసీలు ఛలో ఐటీడీఏ ఉట్నూర్ ద్వారా ప్రభుత్వానికి తమ గళాన్ని వినిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంఘం మండల




అధ్యక్షులు మెస్రం చిత్రు, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్ది చిన్నయ్య, నాయకులు బద్ది ధర్మయ్య, జూగునాక జగన్, బద్ది చంటి, కుర్సెంగా విజయ్ కుమార్, పూసం సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వాహనాల నిర్వహణ, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వద్దు

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా, వాటి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ల పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ వాహనాల పనితీరు, నిర్వహణను కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల్లోని సమాచార ప్రసార పరికరాల పనితీరును కూడా ఆయన తనిఖీ చేశారు. ప్రజలకు అందించే పోలీస్ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీస్ వాహనాలను ఎల్లప్పుడూ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి పోలీస్ వాహనంలో ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర లైట్, తాళ్లు, ట్రాఫిక్ కోన్లు, నేరస్థల రక్షణ రిబ్బన్లు, హెల్మెట్, రాళ్ల దాడి నుంచి రక్షణ కవచం, లాఠీ, శరీర రక్షణ కవచం, ప్రతిఫలించే భద్రతా జాకెట్లు తదితర అత్యవసర, రక్షణ సామగ్రి తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వాహనాల నిర్వహణలో లోటుపాట్లను ఎప్పటికప్పుడు





గుర్తించి వెంటనే సరిదిద్దాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ప్రతి నెలా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులను ఆదేశించారు. పోలీస్ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని ఎల్లప్పుడూ మంచి స్థితిలో ఉంచాలని డ్రైవర్లకు సూచించారు. పోలీస్ అధికారుల ఆధీనంలోని వాహనాలను సొంత వాహనాల మాదిరిగా జాగ్రత్తగా నిర్వహించాలని సీపీ తెలిపారు. నిర్ణీత వ్యవధిలో వాహనాల మరమ్మతులు, ఇంజిన్ ఆయిల్ మార్పు, టైర్ల నిర్వహణ తదితర అంశాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా వాహనాల నిర్వహణపై డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి, వాహనాల పనితీరు, భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు వేగవంతమైన పోలీస్ సేవలు అందించడంలో పోలీస్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని, వాటి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.

# బీసీ కులగణనపై కేంద్రం మాట తప్పింది!

### హామీ ఇచ్చి.. ఇప్పుడు శాస్త్రీయ లెక్కలకు మంగళం? బీసీ కాలమ్, ప్రత్యేక కోడ్‌తో సమగ్ర కులగణన చేపట్టాలి

### దిష్టిబొమ్మ దహనానికి బీసీ నేతల యత్నం.. అడ్డుకున్న పోలీసులు హక్కుల కోసం పోరాటం ఆపేది లేదు: రూప్నార్ రమేష్

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** బీసీ కులగణన విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీసీ సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణనలో బీసీ కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ.. ప్రస్తుతం శాస్త్రీయ పద్ధతిలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించేందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించింది. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మంగళవారం కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు నాయకులు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



### హామీ అమలెప్పుడు?

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నార్ రమేష్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం 2025 మే 1న ప్రకటించిందన్నారు. కేంద్రం ఇచ్చిన ఈ హామీపై బీసీ వర్గాల్లో ఆశలు ఏర్పడ్డాయని, అయితే హామీకి అనుగుణంగా కులాల వారీగా సమగ్రంగా, శాస్త్రీయంగా లెక్కలు చేపట్టేందుకు స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు. బీసీల జనాభా ఎంత ఉందో కచ్చితమైన గణాంకాలు లేకపోవడంతో విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలు తదితర రంగాల్లో తగిన వాటా దక్కడం లేదన్నారు.

### ప్రత్యేక బీసీ కాలమ్ ఏర్పాటు చేయాలి

జనగణనలో ఓబీసీ కుటుంబాలను సమగ్రంగా లెక్కించాలని రమేష్ డిమాండ్ చేశారు. ప్రతి కులానికి ప్రత్యేక గుర్తింపు ఉండేలా యూనిక్ కోడ్ కేటాయించాలని, జనాభా వివరాలను కులాల వారీగా నమోదు చేయాలని కోరారు. జనగణనలో ప్రత్యేకంగా బీసీ కాలమ్ ఏర్పాటు చేస్తేనే దేశంలోని బీసీల వాస్తవ జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన గణాంకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆ గణాంకాల ఆధారంగానే భవిష్యత్తులో బీసీలకు సంక్షేమ పథకాలు, విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించే విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

### అసెంబ్లీ తీర్మానానికీ మద్దతివ్వలేదు

రాష్ట్ర అసెంబ్లీలో బీసీ కులగణనకు సంబంధించిన తీర్మానం ప్రవేశపెట్టిన సమయంలో బీజేపీ సభ్యులు మద్దతు ఇవ్వకుండా అసెంబ్లీని బహిష్కరించారని రమేష్ విమర్శించారు. బీసీలకు సంబంధించిన కీలకమైన అంశంపై బీజేపీ వైఖరి స్పష్టమైందన్నారు. ఒకవైపు బీసీ కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించడం, మరోవైపు రాష్ట్రంలో బీసీ కులగణనకు సంబంధించిన తీర్మానాల విషయంలో భిన్నంగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బీసీల ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం

బీసీల హక్కుల కోసం తమ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపేది లేదని రూప్నార్ రమేష్ స్పష్టం చేశారు. పోలీసులు అడ్డుకున్నంత మాత్రాన ఉద్యమం ఆగదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టాలని, బీసీల వాస్తవ జనాభాను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరిగే వరకు దశలవారీగా నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లాహు కుమార్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సాయికృష్ణ, నాయకులు అసద్, జయరాజ్, వెంకన్న, ముబీన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీపీసీసీ సోషల్ మీడియా బాధ్యతలు చేపట్టిన నాయకులకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభినందనలు



మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ సెక్రటరీగా నియమితులైన కె. తిరుపతి, టీపీసీసీ మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా సెక్రటరీగా నియమితులైన కండే కృష్ణలు మంగళవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వారిని అభినందించి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ అంగిడి రాజేష్, మంచిర్యాల జిల్లా ఆర్‌జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, కార్పొరేటర్ గాండ్ల సత్తమ్మ పాల్గొన్నారు.

## రాజ్యాంగం కల్పిత కథ కాదు... భారత ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం.

--సీడిఎఫ్




జన్నారం,సెప్టెంబర్15 (ప్రజాజ్యోతి) హమారా ప్రసాద్ రచించిన "రాజ్యాంగం ఒక కల్పిత కథ" అనే పుస్తకాన్ని ఈ నెల 18న ఆవిష్కరించనున్న నేపథ్యంలో క్రిస్టియన్ డెమొక్రటిక్ ఫోరం (సీడిఎఫ్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా సీడిఎఫ్ రాష్ట్ర ఫైనాన్స్ కం. ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాస్టర్ ఫాలేమ్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, దేశంలోని ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, మత స్వాతంత్ర్యం, ప్రాథమిక హక్కులు కల్పించే అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థ అని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని కించపరిచేలా లేదా ప్రజల్లో అపోహలు కలిగించేలా ప్రచారం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇలాంటి కార్యక్రమాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రశ్నిస్తామని సీడిఎఫ్ స్పష్టం చేసింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26 ద్వారా కల్పించిన మత స్వేచ్ఛ మరియు మత సంస్థల హక్కులను క్రైస్తవ సమాజం ఎంతో గౌరవిస్తుందని, దేశంలోని అన్ని మతాలు, వర్గాలు, భాషలకు సమాన హక్కులు కల్పించే రాజ్యాంగ పరిరక్షణను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని సీడిఎఫ్ పేర్కొంది.ఈ పుస్తక ఆవిష్కరణపై సంబంధిత అధికారులు చట్టపరమైన అంశాలను పరిశీలించాలని సీడిఎఫ్ కోరింది. రాజ్యాంగాన్ని అవమానించే ఏ చర్యనైనా శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టపరమైన మార్గాల్లో ఎదుర్కొంటామని సీడీఎఫ్ ప్రకటించింది.రాజ్యాంగాన్ని కాపాడటం అంటే ప్రతి భారతీయుడి హక్కులను కాపాడటమే. రాజ్యాంగ పరిరక్షణ కోసం క్రైస్తవ సమాజం ఐక్యంగా నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి.



జన్నారం,సెప్టెంబర్15(ప్రజాజ్యోతి) విశ్వబ్రాహ్మణులలో ఉన్న పేద వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం ఆదేశానుసారంజిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్,జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి అన్నపూర్ణ ల ఆధ్వర్యంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా కార్పొరేషన్ టౌన్ అధ్యక్షులుగా చెల్మోజు సుగుణాకర్ చారి, ప్రధాన కార్యదర్శిగా సతీష్ చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రామ్మోహన్ చారి లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి నరసింహ చారి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్ట వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజా చారి, నస్పూర్ అధ్యక్షులు మునిగంటి సత్యనారాయణ జన్నారం కోశాధికారి తొగిటి కిషన్ లు పాల్గొన్నారు

## అంబేద్కర్‌ను అవమానిస్తే ఊరుకోం

**అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా 17న భారీ ర్యాలీ**

**లుంబిని దీక్షాభూమి నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ప్రదర్శన**

**సీఐకి వినతిపత్రం అందజేసిన సెంటర్ కమిటీ సభ్యులు**




Bharat Ratna Dr. B.R. Ambedkar Sangham

ఆసిఫాబాద్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆసిఫాబాద్‌లో నిరసన సెగ రగిలింది. అంబేద్కర్ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సెంటర్ కమిటీ సభ్యులు.. ఇలాంటి అవమానకర వ్యాఖ్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. కోట్లాది మంది ప్రజల ఆత్మగౌర వాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్య మని మండిపడ్డారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం గా వ్యవహరించే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో నిలదీస్తామని తెలిపారు. హమారా ప్రసాద్ తాను రాసిన పుస్తకాన్ని ఈ నెల 18న విడుదల చేయనున్న నేపథ్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 17న ఉదయం 11 గంటలకు లుంబిని దీక్షాభూమి నుంచి అంబేద్కర్ చౌక్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ర్యాలీకి అనుమతి ఇవ్వడంతోపాటు శాంతియుత నిరసనకు అవసరమైన సహకారం అందించాలని కోరుతూ సెంటర్ కమిటీ సభ్యులు ఆసిఫాబాద్ సీఐకి వినతిపత్రం సమర్పించారు. "అంబేద్కర్‌పై అవ మానం అంటే రాజ్యాంగ విలువలపై దాడే. అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ.. అంబేద్కర్ గౌరవాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతాం" అని వారు స్పష్టం చేశారు.

## సర్పంచ్ ను విధుల నుంచి తొలగించాలని సీఐటీయూ డిమాండ్



బెజ్జూర్ 15 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):మండలంలోని సల్గుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని మండలం పరిషత్ కార్యాలయంలో ఎదుట గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సిఐటియు యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ నిరసనలు తెలిపారు... విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు సత్తయ్యను సర్పంచ్ తో పాటు తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధ్యుడైన సర్పంచ్ ను విధుల నుంచి తొలగించాలన్నారు వినతిపత్రాన్ని అందజేశారు.. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు కార్మికులు పాల్గొన్నారు

## కార్మికులపై నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ నేడు సామూహిక దీక్ష




మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): కార్మికుల పోరాటాల పై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ విధానాలను వ్యతిరేకిస్తూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న సామూహిక నిరసన దీక్షల్లో జిల్లాలోని ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మంగళవారం పిలుపునిచ్చారు. ఈ దీక్షల్లో ఉద్యోగులు, కార్మికులు పాల్గొంటున్నట్లు తెలియజేస్తూ మంగళవారం జిల్లా ఐసీడీఎస్ డీడ బ్యాంక్, డీఎంహెచ్ఓలకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత రెండున్నర సంవత్సరాలుగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక వర్గం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో కార్మికులు, పోరాడుతున్న సీఐటీయూ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. శాంతియుతంగా హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు, ఆశా వర్కర్లను మహిళలనే కనీస గౌరవం లేకుండా పోలీసులు రోడ్లపై ఈడ్చుకెళ్లడం దారుణమన్నారు.అదే సమయంలో దోమలగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంగన్వాడీలు, ఆశా వర్కర్లు మావోయిస్టులు, నక్సలైట్లు వచ్చారంటూ దుష్ప్రచారం చేశారని, దీనిపై సంబంధిత సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు.సెప్టెంబర్ 16న జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే సామూహిక నిరసన దీక్షల్లో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకేపీ వీవోఏలు, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ కార్మికులు, వివిధ రంగాల హమాలీలు, హాస్టల్స్, ఆసుపత్రులు, మెడికల్ కాలేజీ వర్కర్లు, సింగరేణి ఉద్యోగులు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, బిల్డింగ్, ట్రాన్స్‌పోర్ట్ తదితర సంఘటిత, అసంఘటిత రంగాల ఉద్యోగులు, కార్మికులు పాల్గొని దీక్షను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ నాయకులు ఎస్. శోభ, వి. పద్మ, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్ లో అక్రమంగా ఓటు నమోదుకు యత్నం

**– విచారణ చేయాలని తహశీల్దార్ కు వినతి**




**జన్నారం,సెప్టెంబర్15 (ప్రజాజ్యోతి)** మంచి ర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామ పంచాయతీలో ఓటరు జాబితా నమోదు (సర్) లో అక్రమాలు చోటు చేసుకుంటున్నా యని సర్పంచ్ లకావత్ సక్కు నాయక్ ఆరోపించా రు. సోమవారం రోజున తహసీల్దార్ బక్కయ్య కు ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సక్కు నాయక్ మాట్లాడు తూ గతంలో ఉమ్మడి కవ్వాల్ గ్రామ పంచాయతీగా ఉన్న తమ పంచాయతీ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం మూడు పంచాయతీలుగా విభజించడం జరిగిందని, కవ్వాల్ గ్రామ పంచాయతీ నుండి హాస్టల్ తండా, బంగారు తండా గ్రామపంచా యతీ లు ఏర్పడ్డాయని అన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సర్ ప్రక్రియలో స్థానికంగా నివాసం లేని కొందరు వ్యక్తులు, ఇతర పంచాయతీలకు చెందిన వారు తమ పంచాయతీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారికి గ్రామంలో నివాసం, ఇంటి పన్ను, రేషన్ కార్డు వంటి ఎలాంటి ఆధారాలు లేవని, కొందరు తప్పుడు, అనుమానాస్పద పత్రాలను సమర్పిస్తున్నారని ఆరోపించారు. కావున ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల నివాస స్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారు సమర్పించిన పత్రాల నిజానిజాలను ధృవీకరించాలని కోరారు. విచారణలో నివాసం లేని వ్యక్తులు తప్పుడు పత్రాలతో ఓటు నమోదుకు ప్రయత్నించి నట్లు తేలితే చట్టపరంగా, ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గ్రామ సమస్యలు చెప్పండి.. పరిష్కారానికి అండగా ఉంటా: సుగుణక్క

**సర్పంచులతో ప్రత్యేక సమావేశం..**

**అభివృద్ధి పనులపై చర్చ**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అండగా ఉంటానని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. మంగళవారం డీసీసీ కార్యాలయంలో రెబ్బెన, వాంకిడి, కెరమెరి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఒక్కో మండలానికి చెందిన సర్పంచులతో విడివిడిగా భేటీ అయి గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం తదితర అభివృద్ధి పనులపై సర్పంచులతో చర్చించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు కోసం త్వరలోనే ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి కృషి చేస్తానని సుగుణక్క తెలిపారు. గ్రామాల అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సర్పంచులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో అజ్మీర శ్యామ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ ఎస్సైని సన్మానించిన వాలీబాల్ క్రీడాకారులు



**బెజ్జూర్ 15 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో నూత నంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై విజయ్ ను నేడు వాలీబాల్ క్రీడాకారులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు యువకులను ఉద్దేశించి ఎస్ఐ విజయ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి చూపాలని గ్రామ అభివృద్ధిలో,క్రీడల అభివృద్ధిలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్య క్రమంలో వాలీబాల్ క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## ఇంజనీర్ల సేవలు దేశ నిర్మాణంలో కీలకం

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**నిజాయితీ, నిబద్ధత, సాంకేతిక నైపుణ్యంతో విశ్వేశ్వరయ్య విశిష్ట సేవలు**




**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ఇంజనీర్ల సేవలు దేశ నిర్మాణంలో ఎంతో కీలకమని, అత్యంత నిజాయితీ, నిబద్ధతతో పాటు సాంకేతిక నైపుణ్యం, సృజనాత్మకత, దూరదృష్టి, అంకిత భావంతో దేశ నిర్మాణంలో విశిష్ట సేవలు అందించిన గొప్ప ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కొనియాడారు. విశ్వేశ్వరయ్య 165వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో నిర్వహించిన ఇంజనీర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, భారీ నీటి ప్రాజెక్టుల రూపకల్పన, నీటిపారుదల వ్యవస్థ, వరద నియంత్రణ తదితర రంగాల్లో విశ్వేశ్వరయ్య అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన జన్మదినాన్ని ఇంజనీర్స్ డేగా జరుపుకోవడం ఆయనకు అందిస్తున్న గౌరవం మాత్రమే కాకుండా, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్ల సేవలను గౌరవించుకోవడమేనని అన్నారు. దేశ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సాంకేతిక ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. నిరంతరం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ సంస్థ అభివృద్ధికి ఇంజనీర్లు మరింత కృషి చేయాలని సూచించారు.ఉత్తమ సేవలందించిన ఇంజనీర్లకు సన్మా నం.ఇంజనీర్స్ డే సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్తమ సేవలు అందించిన ఇంజనీర్లను జీఎం మునిగంటి శ్రీనివాస్ సన్మా నించారు. శ్రీరాంపూర్ ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీహెచ్ వెంక టేశ్వర్లు, డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కృష్ణ ప్రసాద్, సీఎంఓఏఐ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు లక్కాకుల మహేష్, శ్రీరాంపూర్ ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఐకే ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి, శ్రీరాంపూర్ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, ఐకే ఓసీపీ ప్రాజెక్ట్ ఇంజనీర్ రామకృష్ణ, శ్రీరాంపూర్ ఓసీపీ ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగ రాజు, శ్రీరాంపూర్ గ్రూప్ ఇంజనీర్ మోహన్, డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డి, డీజీఎం (స్టోర్స్) మల్లేశం, ఏరియా పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీఎచ్‌పీ ఇన్‌చార్జి చంద్రలింగం, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, డీవైపీఎం రాజేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బంగారం లాంటి సింగరేణిని నిర్వీర్యం చేయవద్దు

**విజ్ఞతతో కాపాడాలి : సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు**



**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** బంగారం లాంటి సింగరేణి సంస్థను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి నిర్వీర్యం చేయకుండా విజ్ఞతతో కాపాడాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి చేసి జెన్‌కోకు విక్రయించినా డబ్బులు రావడం లేదని, విద్యుత్‌ను ఉత్పత్తి చేసి ట్రాన్స్‌కోకు విక్రయించినా బకాయిలు చెల్లించడం లేదని, మొత్తంగా సుమారు రూ.54 వేల కోట్ల బొగ్గు, విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని మంద నరసింహారావు ఆరోపించారు. బకాయిలు ఇదే విధంగా కొనసాగితే సింగరేణి మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే సింగరేణి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఖాళీ అయ్యాయని, కార్మికుల జీతాలు, మెయింటెనెన్స్ ఖర్చుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగి అప్పులు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కొత్త బొగ్గు బ్లాకులను చేపట్టేందుకు అవసరమైన నిధులు లేక సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు.కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలతో సింగరేణి ఇన్‌చార్జి మంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో నిర్వహించిన సమావేశంలో సింగరేణికి రావాల్సిన బకాయిల అంశాన్ని ఎమ్మెల్యేలు ప్రస్తావించకపోవడం దురదృష్టకరమన్నారు. తమకు రావాల్సిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, సీఎస్ఆర్ నిధుల గురించి ప్రస్తావించారే తప్ప, సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలపై ఒక్క ఎమ్మెల్యే కూడా ప్రశ్నించకపోవడం ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు.సింగరేణి కార్మిక కుటుంబాల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు సంస్థ పరిరక్షణ విషయంలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. కనీసం అసెంబ్లీలోనైనా సింగరేణి ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని ప్రస్తావిస్తారని ఆశించినా, దానికి కూడా నోచుకోలేదన్నారు.ఇప్పటికైనా సింగరేణిని కాపాడాలంటే తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి రావాల్సిన బకాయిలను, పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని మంద నరసింహారావు డిమాండ్ చేశారు. తెలంగాణకే గుండెకాయలాంటి ప్రభుత్వ రంగ పరిశ్రమగా సింగరేణి నిలుస్తోందన్నారు. గత 15 సంవత్సరాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ పన్నుల రూపంలో లక్ష కోట్ల రూపాయలకు పైగా చెల్లించిన సంస్థగా సింగరేణి ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో అనేక అవార్డులు సాధించిన సింగరేణి, రికార్డు స్థాయిలో లాభాలను ఆర్జించిన సంస్థ అని ఆయన గుర్తుచేశారు. అలాంటి బంగారం లాంటి సంస్థను ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితికి నెట్టకుండా కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి సంస్థ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని మంద నరసింహారావు కోరారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో సింగరేణి కార్మికులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు,అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 15, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు,అప్రమత్తంగా విధులు నిర్వహించాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని రామగుండం కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు . రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ల పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయంలో ఆగస్టు నెల నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో డీసీపీలు,అడిషనల్ డీసీపీ (అడ్మిన్), ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ స్టేషన్,డివిజన్, జోన్ వారీగా పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. నిందితుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాల్లో కేసుల ప్రస్తుత స్థితిగతులను పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా కమిషనరేట్ పరిధి లో నమోదైన తీవ్రమైన నేరాలు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, అదృశ్యమైన వ్యక్తుల కేసులు,గంజాయి కేసులు,రోడ్డు ప్రమాద కేసులతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ వారీగా ఆన్‌లైన్‌లో నమోదైన పెండింగ్ అంశాలను సమీక్షించారు. నేరాల నియంత్రణకు అధికారులు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై కూడా చర్చించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని ఆదేశించారు. పొరుగు జిల్లాలు, రాష్ట్రాల్లో చోటుచేసుకునే పరిణామాలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నచిన్న విషయాలు కూడా పోలీసులకు తెలిసే విధంగా సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. తీవ్రమైన నేరాలు, పోక్సో,ఎస్సీ,ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నివేదికలు పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, యూఐ కేసులపై డీసీపీలు ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, వారానికోసారి సమీక్షించాలని సూచించారు. ఆస్తి నేరాలు, గొలుసు దొంగతనాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని,సీసీఎస్, స్థానిక పోలీసులు



సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో కనిపించే విధంగా పోలీసింగ్, విస్తృతంగా గస్తీ, ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రజలతో సంబంధాలను మరింత పెంచాలని ఆదేశించారు. మహిళలు,బాలల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,లైంగిక నేరాలకు సంబంధించిన కేసులను నిర్దేశిత కాలపరిమితిలోగా దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు.షీ టీమ్స్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని, వినాయక మండపాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలను గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తుతో పాటు కోర్టు కేసుల పరిష్కారంపై కూడా అధికారులు వ్యక్తిగతంగా దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసి,నేర నిర్ధారణ శాతాన్ని పెంచేందుకు డీసీపీలు నిరంతరం సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.కోర్టు కేసుల పురోగతిని సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్లను (ఎన్‌బీడబ్ల్యూ) ప్రత్యేక దృష్టితో అమలు చేయాలని ఆదేశించారు. గంజాయి అక్రమ సరఫరా,రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అదృశ్యమైన వ్యక్తుల కేసులను డీఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఆర్థిక నేరాల్లో నేరపూరితంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి, చట్టప్రకారం స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. సైబర్ నేర విభాగం పనితీరును పోలీస్ కమిషనర్ అభినందించారు. చట్టప్రకారం కేసు నమోదు చేయాల్సిన ప్రతి సందర్భంలో తప్పనిసరిగా కేసు నమోదు చేయాలని సూచించారు.డీజీపీ, సీసీసీ పిటిషన్లతో పాటు ఇతర పిటిషన్లను కూడా త్వరితగతిన విచారించాలని, ఫిర్యాదు నిజమని తేలితే కేసు నమోదు చేయాలని,తప్పుడు ఫిర్యాదుల విషయంలో ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.



### గణేష్ నవరాత్రి ఉత్సవాలపై ప్రత్యేక ఆదేశాలు

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు.విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జన శోభాయాత్ర ముగిసే వరకు ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు. వినాయక మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి మండప నిర్వాహకుడి వివరాలను పూర్తిగా సేకరించాలని ఆదేశించారు.ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, కీలక ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు మండప నిర్వాహకులే బాధ్యత వహించాలని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్ల కోసం సంబంధిత శాఖలతో ముందుగానే సమన్వయం చేసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు,రెచ్చగొట్టే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టినా, వాటిని ఇతరులకు పంపించినా చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక సామాజిక మాధ్యమాల విభాగం,నియంత్రణ గది ఏర్పాటు చేశామని,సామాజిక మాధ్యమాల్లో వెలువడే పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ సి. హెచ్. శ్రీనివాస్,సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డితో పాటు ఇతర సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

---

## బాల్య వివాహాలపై కఠినంగా వ్యవహరించాలి

### కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి** జిల్లాలో బాల్య వివాహాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పోలీసు, రెవెన్యూ, శిశు సంక్షేమం, వైద్యారోగ్యం, విద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. బాలలపై లైంగిక వేధింపులు, దాడులు, అశ్లీల చిత్రాల కోసం వినియోగించే వారిని గుర్తించి పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేయాలని సూచించారు.

### పోషణ మాసంపై సమీక్ష

అనంతరం 'మన అంగన్‌వాడీ--మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా పోషణ మాసం నిర్వహణపై సమీక్షించారు. ఈ నెల 9 నుంచి అక్టోబర్ 8 వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలని, మూడేళ్లలోపు



పిల్లలందరూ అంగన్‌వాడీలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పప్పులు, ఆకుకూరలు, చిరుధాన్యాలతో కూడిన ఆహారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూపారాణి, డీపీవో భిక్షపతి, డీఈవో సచ్చిదానంద చారి, డీసీపీవో మహేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ లో కొలువుదీరిన గణనాథులు.....



**బెజ్జూర్ 15 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మండలంతో పాటు పలు గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి వినాయక మండపాలను.అలంకరణతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఛత్రపతి శివాజీ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏండ్ల బండి పై వినాయకుని తీసుకోని బాజాబ జంత్రీలతో భజన కార్యక్రమాలు మంగళహారతులతో వినాయక ఉత్సవాలు ప్రారంబించారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు మండలి సభ్యులు పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవాలకు సోదరభావమే స్ఫూర్తి

**ముస్లిం మత పెద్దలతో ఎస్పీ డా. జానకి షర్మిల సమావేశం.. ప్రశాంత వాతావరణంలో శోభాయాత్రకు సహకరించాలని పిలుపు**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 15 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో మరియు సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ప్రజల మధ్య ఉన్న సోదరభావం, పరస్పర సహకారం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలు, శోభాయాత్ర సందర్భంగా ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు.ముస్లిం మత పెద్దలు తమ చిన్ననాటి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. గతంలో గణేష్ ఉత్సవాల సమయంలో హిందూ సోదరులతో కలిసి పాల్గొన్న సందర్భాలను గుర్తుచేసుకుంటూ, నిర్మల్‌లో ప్రజల మధ్య ఉన్న స్నేహభావం, సోదరభావం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లు, తమకు ఉన్న సూచనలు మరియు సమస్యలను మత పెద్దలు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. వారి సూచనలు, అభ్యర్థనలను జిల్లా ఎస్పీ సానుకూలంగా విని, ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలందరూ తనకు సమానమేనని, ఎవరికైనా ఏదైనా సమస్య లేదా ఇబ్బంది ఎదురైతే తనను సంప్రదించవచ్చని, వారి సమస్యలను విని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఉత్సవాలు, శోభాయాత్ర మరియు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ప్రజలందరి సహకారంతో నిర్మల్ జిల్లాలో శాంతి, సోదరభావం మరియు పరస్పర గౌరవంతో గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలతో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, ప్రవీణ్, సమ్మయ్య మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సిరికొండలో ఘనంగా గణనాథుని ప్రతిష్టాపన

### యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు

### విగ్రహాన్ని విరాళంగా అందించిన డాక్టర్ లక్కం మల్లేష్ యాదవ్



**సిరికొండ, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం 'యువ చైతన్య యూత్' ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల నడుమ గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు, భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ వినాయక విగ్రహాన్ని డాక్టర్ లక్కం మల్లేష్ యాదవ్ విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో 'యువ చైతన్య యూత్' అధ్యక్షుడు, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొడ్డ దత్తాత్రేయ మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా యూత్ అధ్యక్షుడిగా ప్రజల సేవలో ఉన్నానని, గ్రామస్తుల ఆశీస్సులు, భగవంతుడి దయతోనే నేడు సర్పంచ్‌గా ఎన్నికయ్యానని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు సునీల్ పటేల్, రాములు, వార్డు మెంబర్ సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బత్తుల శంకర్, యూత్ ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంటల రక్షణ పేరుతో అక్రమ విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు

**--?గాంధారి వద్ద కరెంట్ తీగ తగిలి బీహార్‌కు చెందిన లారీ క్లీనర్ మృతి**

**--?రైతుపై హత్య కేసు నమోదు -- రిమాండ్‌కు తరలింపు**



**నేరడిగొండ సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):**పంట రక్షణ పేరుతో ప్రమాదకర అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తే హత్య నేరంతో సమానమైన కఠిన చర్యలు తప్పవని ఇచ్చోడ సి హెచ్ రమేష్ పేర్కొన్నారు.మంగళవారం రాయ్‌పూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ నేరడిగొండ మండలం కుప్టి వద్ద మరమ్మతుల్లో ఉన్న బ్రిడ్జిని గమనించకుండా అతివేగంగా వెళ్లి అక్కడ ఉన్న ట్యాంకర్‌ను ఢీకొట్టింది.అదే సమయంలో బ్రిడ్జి మరమ్మతులు చేస్తున్న పలువురు కార్మికులు అక్కడ నిద్రిస్తుండగా, వారి నిద్రిస్తున్న బట్టలపై నుంచి లారీ వెళ్లింది. అయితే లారీ అతివేగంగా వస్తున్న విషయాన్ని గమనించిన కార్మికులు ఒకరికి స్వల్ప గాయం కాగా తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.ప్రమాదంలో మనుషులు మరణించి ఉంటారనే భయంతో లారీ డ్రైవర్ అవదేశ్, క్లీనర్ రూపేష్ లారీని వదిలి పరారయ్యారు.ఈ క్రమంలో మండలంలోని గాంధారి గ్రామ శివారులో ఆత్రం చంద్రబాన్ కౌలుకు తీసుకున్న మొక్క జొన్న పంటకు రక్షణగా అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రమాదకర విద్యుత్ తీగను తగిలి లారీ క్లీనర్ రూపేష్ కుమార్ (21)బీహార్, అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పంటలకు రక్షణ పేరుతో అక్రమంగా ప్రమాదకర విద్యుత్ తీగలు ఏర్పాటు చేసిన ఆత్రం చంద్రబాన్‌పై హత్య నేరంతో సమానమైన కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు. పంటలకు రక్షణగా జంతువులు రాకుండా ఏర్పాటు చేసే అక్రమ విద్యుత్ తీగల వల్ల మనుషులు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సీఐ సూచించారు.జిల్లాలో ఇప్పటికే ఇలాంటి ప్రమాదకర విద్యుత్ తీగల కారణంగా ప్రాణనష్టం జరిగిన ఘటనలు నమోదయాయని తెలిపారు.ప్రాణం కంటే పంట ఎక్కువ కాదు అని స్పష్టం చేశారు. ఎవరూ తమ పొలాలకు రక్షణ పేరుతో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయవద్దనిహెచ్చరించారు.అదేవిధంగా లారీ ప్రమాదం చేసిన లారీ డ్రైవర్ అవ్వతేష్ కుమార్ యాదవ్ (21) లారీ డ్రైవర్, పై సైతం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.పంటల రక్షణ పేరుతో అక్రమ విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు గాంధారి వద్ద కరెంట్ తీగ తగిలి బీహార్‌కు చెందిన లారీ క్లీనర్ మృతి రైతుపై హత్య కేసు నమోదు రిమాండ్‌కు తరలింపు ప్రాణం కంటే పంట ముఖ్యం కాదు: ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్

## చక్కటి ఘనమూర్తి- త్వరిత కు మొదటి బహుమతి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)** జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు పర్యావరణ పరిరక్షణ కుతమ వంతుగా కృషి చేస్తు న్నారు. ఇందులో బాగంగా చిరుదశ నుంచి పర్యావరణ పరిరక్షణ ఉద్యమం రావాలనే ఆయా పాఠశాలల్లో విద్యా ర్థులకు పర్యావరణ పరిరక్షణ పై సలహాలు, సూచనలు చేస్తూ ఆదిశ గా నడు చుకునే విదంగా వద్యార్థుల కు అవగాహన కల్పిస్తూ మార్గా లు చూపుతున్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిర క్షణకు మట్టి విగ్రహాలను లేదా ఇతర కెమికల్, పిఓపిలను దూరం పెట్టి పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో పెట్టుకొని తమకు నచ్చిన సామాగ్రిలతో ఆకర్షణీయమైన వాటితో వినాయక విగ్రహాలను తయారు చేసి వినూత్న రీతిలో పూజించాలని సూచించడం, విద్యార్థుల తెలివికి చెక్ పెట్టే విదంగా సూచనలు ఇవ్వడం వల్ల చిన్న వయసులోనే మన్ననలు పొందుతున్నారు. వినాయక విగ్రహాలు చక్కగా తయారు చేసి మన్ననలు పొందుతున్నారు. ఆదిలాబాద్ సమీపంలోని దుర్గానగర్‌లో ఉన్న రీజొనె న్స్ వరల్డ్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఎం. త్వరితా రెడ్డి గోధుమ పిండితో తయారుచేసిన పర్యావరణ రహిత వినాయక విగ్రహానికి మొదటి బహుమతి దక్కింది. ఆదిలాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యుడు ప్రమోద్ రెడ్డి కూతురు గోదుమ పిండి తో తయారు చేసిన వినాయక విగ్రహం పలువురిని ఆకట్టుకుంది. త్వరితా రెడ్డిని అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## గురువులకు గురు రత్న అవార్డులు అందజేత.



నిర్మల్ టౌన్ : సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి) నిర్మల్ పట్టణంలో ఇటీవల ఫ్రెండ్స్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 100 కు పైగా పాఠశాల యజమానులకు, ఇతర సిబ్బందికి గురురత్న అవార్డులు ప్రధానం చేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణ బ్రైట్ గ్లోబల్ స్కూల్ యజమాన్యం అలాగే సిబ్బందికి ఆ అవార్డులు ప్రధానం చేశారు. అందులో అన్వర్ పాషా కరెస్పాండంట్, మురద్ బేగ్ ప్రిన్సిపాల్, ముస్తాక్ ఖాన్, హాఫిజ్ నొమన్ ఖాన్ జ్ షాజియా, అయేషా, హుదా తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

**ర్హులైన ప్రతి మహిళను ఎస్‌హెచ్‌జీల్లో చేర్చాలి రుణ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి**

**కలెక్టర్ భవేశ్ మిశ్రా**





నిర్మల్ జిల్లా ప్రతి నిధి ,సెప్టెంబర్ 15 ,(ప్రజా జ్యోతి). నిర్మల్ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కి అధికారులు నిరంతరం కృషి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో చేరే విధంగా చూడాలన్నారు. మహిళా సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మంజూరు చేసి న రుణాలు, మొత్తం రుణ లక్ష్యం, రుణాల తిరిగి చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుణ మంజూరు లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలన్నారు. మహిళా సంఘాలకు రుణాలు అందించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలని చెప్పారు. మహిళా సంఘాలకు రుణాలు అందిస్తే స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదుగుతారని చెప్పారు. ఎస్ హెచ్ జి మహిళలకు ఆర్థిక అక్షరాస్య తపై అవగాహన కల్పించాలని వివరించారు. డిజిటల్ చెల్లింపులలో వారిని ప్రోత్సహించాలని తెలిపారు. రుణాల తిరిగి చెల్లింపులో డిజిటల్ మాధ్యమాలు వినియోగించేలా వారికి శిక్షణ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఒ విజయలక్ష్మి, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరినది లో నిమజ్జన ఏర్పాట్లకై పర్శిలించిన మున్సిపల్ చేర్మెన్ అంకం మౌనిక,అధికారులు



ఖానాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి ) ఖానాపూర్ మున్సిపల్ పరిధిలోని గోదావరి నది తీరాన జరిగే గణేష్ నిమర్జనం పనులు అధికారులతో కలిసి ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అంకం మౌనిక మహేందర్ పాల్గొని నిమజ్జనంకు కావలసిన క్రేన్ తోపాటుప్రజలకు ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్ల సంరక్షణ ఏర్పాటు గోదావరి నది తీరాన ఉన్నచెట్ల కొమ్మలను తీసివేయాలి విధి దీపాలను పెట్టాలని అన్నీ సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుమ్మల అశోక్ ఆనంద్ బండి పెల్లి ప్రకాష్ రాజ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు

## వెదురు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా మేదరి (మహేంద్ర )సంఘ అధ్యక్షులు సిలివేరి లక్ష్మీ నరసయ్య**



ఖానాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి )ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 18 హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేదరి మహేంద్ర సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు సిలివేరి లక్ష్మీ నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తరతరాలుగా తట్టలు బుట్టలు, అలంకరణ వ్యవసాయ వస్తువులు సహాయక పనిముట్లు తయారు చేస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములమవుతూ, వెదురును ఆధారంగా చేసుకుని చేతివృత్తి ద్వారా సమాజానికి ఉపయోగకరమైన వస్తువులను అందిస్తున్న మేదరి మహేంద్రుల వృత్తికి, కళకు, సంస్కృతికి తగిన గుర్తింపు తీసుకురావడానికి ప్రపంచ వెదురు దినోత్సవం ఒక మంచి అవకాశమని అని అన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవ విజయవంతం చేయడమే మన విజయమని, రాబోయే రోజులలో మనకు రావలసిన వివిధ పథకాలను ప్రభుత్వం నుండి అందిపుచ్చుకోవాలంటే మనం ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేసి మన ఉనికిని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారికంగా ప్రపంచ వెదురు దినోత్సవాన్ని నిర్వహించడం మేదరి మహేంద్రుల సంప్రదాయ వృత్తికి లభిస్తున్న గౌరవంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వెదురు ఆధారిత వృత్తికి ప్రభుత్వ గుర్తింపు, కళాకారులకు ఉపాధి, ఆర్థిక అవకాశాలు, సంక్షేమ పథకాలు మరింతగా అందేలా తమ గొంతును వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని వెదురు చేతివృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేదరి మహేంద్ర కుటుంబాలను సమన్వయం చేసి సెప్టెంబర్ 18న పెద్ద సంఖ్యలో హైదరాబాద్ లోని రవీంద్రభారతికి తరలివచ్చేలా కృషి చేయాలని లక్ష్మీ నరసయ్య అన్నారు

## దోపిడీ కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు

**2017 నాటి కేసులో నిందితులకు శిక్ష..**

**ఒక్కొక్కరికి రూ.300 జరిమానా**

నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 15 ,( ప్రజాజ్యోతి ) 2017లో నమోదైన దోపిడీ కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరికి నిర్మల్ గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.300 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. కేసు వివరాల ప్రకారం.. 2017 వ సంవత్సరం , సెప్టెంబర్ 27 న అర్ధరాత్రి సమయంలో రామాయంపేట నుంచి ఔరంగాబాద్ వైపు ఈచర్ వాహనంలో వెళ్తున్న ఫిర్యాదుదారు మహ్మద్ అజీజ్ వాహనాన్ని సరస్వతీనగర్/ఎస్.ఎస్.నగర్ సమీపంలో స్కార్పియో వాహనంలో వచ్చిన నలుగురు వ్యక్తులు అడ్డగించారు. అనంతరం వాహనం క్యాబిన్‌లోకి ప్రవేశించి ఫిర్యాదుదారుడిపై దాడి చేసి రూ.24,000 నగదు, రూ.13,000 విలువైన శాంసంగ్ మొబైల్ ఫోన్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్‌ను దోచుకున్నారు. ఈ ఘటనపై ముధోల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు పటిష్టంగా దర్యాప్తు చేపట్టారు. నిందితులపై న్యాయస్థానంలో అభియోగాలను నిరూపించేందుకు అవసరమైన ఆధారాలను సమర్పించారు. పోలీసుల దర్యాప్తు, ప్రాసిక్యూషన్ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరు నిందితులను దోషులుగా నిర్ధారించింది. శిక్ష పడిన నిందితుల్లో మొహమ్మద్ ఇమ్రాన్ ఖురేషీ (22), నాందేడ్ మరియు అన్వర్ ఖాన్ (24), నిజామాబాద్ ఉన్నారు. వీరికి సెక్షన్ 235(2) ప్రకారం ఒక్కొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.300 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. కేసును పటిష్టంగా దర్యాప్తు చేసి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రాసిక్యూషన్ అధికారిని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అభినందించారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. నేరస్తులు ఎంతకాలం తర్వాత అయినా చట్టం నుంచి తప్పించుకోలేరని, నేరాలకు సంబంధించిన కేసుల్లో పటిష్టమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్ష పడేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు. కేసు దర్యాప్తు మరియు ప్రాసిక్యూషన్‌లో కె. రమేష్, ఎస్ఐ (ఎల్/ఓ), ఎం. ప్రభాకర్, అసిస్టెంట్ కోర్ట్ ఎల్/ఓ, మహేందర్ సింగ్, సిడిఓ, ముధోల్ పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా లోకిని రాము నియామకం

**పార్టీ రాష్ట్ర అధినేత కల్వకుంట్ల కవితను కలిసిన రాము**




ఖానాపూర్ సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ రక్షణ సేనపార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా ఖానాపూర్ కు చెందిన లోకిని రామును నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధినేత కల్వకుంట్ల కవిత ప్రకటించారు ఈ మేరకు మంగళవారంలోకిని రాము హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు గతంలో వైయస్సార్టీపి షర్మిల పార్టీలో నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసిన రాము రానున్న రోజుల్లో ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలో పాటు ముధోల్ నిర్మల్ నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ కార్యవర్గాలను ఏర్పాటు చేసి ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



**సోనాల, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి ):**ఇటీవల జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ట్రాస్మా ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన బొమ్మెత్త సంజయ్ కుమార్ మరో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మడావి వెంకటరమణ కు ఉషోదయ స్కూల్ సోనాల ఉపాధ్యాయ బృందం, పూర్వ ఉపాధ్యాయులు కలిసి స్థానిక పాఠశాలలో సన్మానించడం జరిగినది.పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో విశిష్టమైన సేవలకు గుర్తింపు పొందడం చాలా గొప్ప విషయం అని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఉపాధ్యాయుల సన్మానం, టీఎల్ఎం మేళా వేడుకలు






**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కా ర్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, ఇతర ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమాజ నిర్మాణంలో, దేశపు రోగతిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని క్తలు కొనియాడారు.

**టీఎల్ఎం మేళా ఏర్పాటు:**

విద్యార్థుల్లో సృజనాత్మకత ను పెంపొందించేందుకు టీ ఎల్ఎం (టీచింగ్ లర్నింగ్ మె టీరియల్స్) మేళాను ఘనంగా ఏర్పాటు చేశారు.సాంకే తికతతో కూడిన విద్య నేటి ఆధునిక సాంకేతికత, ఏఐ (ఏఐ) వంటి నూతన పరిజ్ఞా నాన్ని అందిపుచ్చుకుంటూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల అంకితభావంతో, సమాజం బాగుపడాలన్నా, దేశం అభివృద్ధి చెందాలన్నా నా ణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు అలుపెరగకుండా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ప్రభుత్వ సహకారం వల్ల విద్యారంగం అభివృద్ధికి, బోధనా సామగ్రి సమకూర్చేందుకు ప్రభుత్వ పరంగా తగిన నిధులు విడుదల చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఘనంగా సన్మానం చేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలూరులో తడి, పొడి చెత్త బుట్టల పంపిణీ

**స్టీల్ బ్యాంక్ ఏర్పాటు**



**సారంగాపూర్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:**మండలంలోని ఆలూరు గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం తడి చెత్త, పొడి చెత్త సేకరణ కోసం చెత్త బుట్టల పంపిణీతో పాటు స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఈర్ల చిన్నయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి లక్ష్మీకాంతరావు, మండల పంచాయతీ అధికారి అబ్దుల్ అజీజ్ ఖాన్తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్య పరిరక్షణలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ ఈర్ల చిన్నయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## జామ్‌లో ఘనంగా వినాయక ప్రతిష్ఠాపన వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**



**సారంగాపూర్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో ఎల్లో ఫ్లవర్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిష్ఠాపన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహానికి వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరిపే రవళి విలాస్, వార్డు సభ్యులు ఆడెపు లక్ష్మి మహేందర్, నరేష్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తిరుమల చారి, బీసీ--ఎస్సీ--ఎస్టీ మండల సంఘం అధ్యక్షుడు నర్సయ్య, సంఘం మండల సెక్రటరీ గోవర్ధన్, ఆర్.వి. వెంకటరమణ, ఎల్లో ఫ్లవర్స్ యూత్ సభ్యులు, ఆదర్శ కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఎల్లో ఫ్లవర్స్ యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటు



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** మండలంలోని చామనపల్లి గ్రామంలో మంగళవారం రోజున బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్, ఉప సర్పంచ్ గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గంగాసాగర్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ పనులు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తోపాటు మొత్తం ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వ ప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటు శర వేగంగా అడుగులు పడుతున్నాయి, వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాంతంలో జాయింట్ యూజర్ ఎయిర్ ఫీల్డ్ ప్రాజెక్టును అతి త్వరలో పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు వే గవంతం చేసింది. న్యూఢిల్లీలో తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమా న యాన మంత్రి కె.రామ్మో హన్ నాయుడుతో కలిసి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష లో ఈ ప్రాజెక్టుపై పలు కీలక నిర్ణయాలు తీసు కున్నారు.

**ప్రాజెక్టుకు నోడల్ ఆఫీసర్ల నియామకం**

ప్రాజెక్టు పురోగతిని వేగవం తం చేసేందు కు రక్షణశాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయించారు. జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు సంబంధించిన డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూప కల్పన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్తర తెలంగాణలో పౌర విమాన యాన సౌకర్యాలు పెంచడం తో పాటు దేశ రక్షణ సామ ర్థ్యాలను బలో పేతం చేసేం దుకు ఆదిలాబాద్ వ్యూహా త్మకంగా అత్యంత కీలకమని, దీని అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు.

**అదనంగా 1,500 ఎకరాల భూమి సేకరణ**

ఈ విమానాశ్రయం కోసం 2.75 కిలోమీటర్ల రన్‌వేని ర్మించను న్నారు. ఐఏఎఫ్ వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా తెలంగాణ ప్రభుత్వం మరో 1,500 ఎక రాల భూమిని సేకరించ నుంది. ఇక్కడ ట్రైనర్ ఎయిర్ క్రాఫ్టలు, హ్యాంగర్స్, ట్రైనింగ్ అండ్ మెయింటెనెన్స్ సదు పాయాలతో పాటు... ఎయి ర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆధునిక సివిల్ టెర్మినల్, 'మెయిం టెనెన్స్ అండ్ రిపేర్ ఆపరే షన్స్'ఫెసిలిటీని ఏర్పాటు చేయనున్నారు. ఏళ్ల నిరీక్షణ తుది దశకు చేరిందని, ఈ ప్రాజెక్టు తో ఉత్తర తెలం గాణ రూపురేఖ లు మార నున్నాయని కిషన్ రెడ్డి స్ప ష్టం చేశారు.

# ముండల విలాస్‌కు ప్రతిష్టాత్మక గురు రత్న అవార్డు




**సారంగాపూర్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:**జామ్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు ముండల విలాస్‌కు ప్రతిష్టాత్మకమైన గురు రత్న అవార్డు లభించింది. విద్యారంగంలో విశేష సేవలందించడంతో పాటు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించేందుకు ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు ముండల విలాస్ నిరంతరం కృషి చేస్తున్నా రు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఉపయోగపడే పలు కార్య క్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు మరియు సమాజం మధ్య సత్సంబంధాలు పెంపొందించే కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. అదేవిధంగా హ్యూమానిటీ ఫౌండేషన్ ద్వారా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ, ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. విద్యా సేవతో పాటు సామాజిక సేవలోనూ ఆయన చేస్తున్న కృషిని నిర్వాహకులు అభినందించారు. ఆధ్వర్యం లో నిర్మల్‌లోని పెన్షనర్స్ భవన్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముండల విలాస్‌ను గురు రత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల అభివృద్ధి, విద్యారంగ సేవలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, సామాజిక సేవలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ముండల విలాస్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి గురు రత్న అవార్డుతో సత్కరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అభివృద్ధికి మరింత కృషి చేస్తూ, వారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించేలా, సమాజం పట్ల బాధ్యతాయుతం గా మెలిగేలా ప్రోత్సహిస్తానని తెలిపారు. విద్యా సేవతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని ముండల విలాస్ పేర్కొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేన బలోపేతానికి కృషి

**జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

**జిల్లా అధ్యక్షుడిగా నియా మకంపై కార్యకర్తల సంబరాలు**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రక్షణ సేన పార్టీ పటిష్టతకు ఆదిలాబాద్ జి ల్లాలో కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు నియమితులైన సందర్భం గా పార్టీ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని టైలర్స్ కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద టపాసులు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నెక్స్ట్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాపురావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధి ష్ఠానానికి కృతజ్ఞతలు తెలి పారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతానన్నారు. ప్రజల హక్కులు, స్థానిక సమస్యల ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి సమష్టి కృషి అవసరమని జిల్లాలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేసేందుకు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని బాపురావు తెలిపారు. అన్ని మండలాల్లో పార్టీ శ్రేణులనుసమన్వ యం చేసుకుంటూ ముందుకుసా గుతానన్నారు. యువత, రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు.

# వడూర్ లో గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే




**నేరడిగొండ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి):** మండలంలోని వడూర్ గ్రామంలో గణేష్ మండపాలను బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ మంగళవారం దర్శించుకున్నారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ గణేష్ మండలి, శ్రీ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకుని, లంబోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం 3వ నంబర్ సాయి గణేష్ మండలి సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్ర మానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడేపు శ్రీకాంత్, నాయకులు దేవేందర్ రెడ్డి, పందరి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** మండలంలోని వడ్యాల్ గ్రామంలో వినాయక చవితిని పురస్కరించు కొని వినాయక విగ్రహాలను మాజీ ఎంపీపీ, ప్రస్తుత కాంగ్రెస్ మండల కన్వీనర్ కొంద్ర నరేష్ రెడ్డి వారి దంపతులు గ్రామంలో పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజలందరూ పర్యావరణాన్ని రక్షించు కొని మట్టి విగ్రహాలను వాడాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామస్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, వడ్యాల్ సర్పంచ్ పసుపుల నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**17 న ప్రతీ భూథ్ లో త్రివర్ణ ఫథాకం ఎగుర వేయాలి**

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)** తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వ హించడం లో అప్పుడు బీ ఆర్ ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. తన క్యాంపు కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, పలువు రు నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లా డారు. అణచివేత, బానిసత్వం, అస్తిత్వ పోరాటం, ప్ర త్యేక రాష్ట్ర ఉద్యమాల్లో ఎంతో మంది అమరులయ్యా రన్నారు. తెలంగా ణ రాష్ట్రంలో సెప్టెంబర్ 17న విమోచ న దినోత్సవాన్ని అధికారి కంగా నిర్వహిస్తామని హామి ఇచ్చిన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు కేవలం ఓవర్గం ఓట్ల కోసం, వారి మెప్పు కోసం చరిత్రను వక్రీకరి స్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం చేపట్టగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహి స్తామ న్నారు. 17న ఉదయం ప్రతిబూత్ స్థాయిలో పార్టీ ఆద్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించాలని, నరేంద్ర మోది 28 యేళ్ల సుదీర్ఘ ప్రజా సేవను దీవిం చేలా సేవా సంకల్ప్ అభి యాన్‌లో భాగంగా సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటి ముందు ఆశీ ర్వాదదీపం వెలిగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ రాష్ట్ర నాయకులు ముస్తా పురే అశోక్, జిల్లా అధికార ప్రతినిధి జివి. రమణసు భాష్ శైలేందర్, రమేష్, అంకత్, శేఖవత్, వెంకట స్వామి, దేవన్న, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బి లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**సోనాల, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండలంలోని పార్టీ బి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని, లబ్ధిదారుల దరఖాస్తులను మంగళవారం నాడు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గ్రామంలోని వివిధ వార్డుల్లో పర్యటించిన ఎంపీడీవో రత్నాకర్ రావు , నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించడంతో పాటు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

## నిబంధనలు ఉల్లంఘించి అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

జైనథ్ మండలంలో రెండు డీజేలపై కేసులు -- డీజే స్వాధీనం

జైనథ్ సిఐ జి శ్రావణ్



**జైనథ్, సెప్టెంబర్ 15,( ప్రజా జ్యోతి)** గణపతి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలిగించేలా నిబంధనలకు వి రుద్ధంగా అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేసిన ఇద్ద రిపై జైనథ్ పోలీసులు కేసులు నమోదు చేశారు. నీరాల గ్రామంలో యాపాలగూడకు చెందిన గోపతి గణేష్, మాం డగడ గ్రామంలో ఏడేడ్ల గ జానంద్ అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేసినట్లు జై నథ్ సీఐ జి. శ్రావణ్ తెలిపారు. రెండు డీజేలను స్వాధీ నం చేసుకున్నారు. ఉత్స వాల పేరుతో శబ్ద కాలుష్యం సృష్టించడం, ప్రజలు, వృద్ధులు, చిన్నారులు, రోగులకు అసౌకర్యం కలిగించడం సహించేది లేదని, నిబంధన లు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్ప వని సీఐ హెచ్చరించారు. ఎస్సై పి.గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నాలా భూమిని కబ్జా చేసి నకిలీ లే అవుట్

ఇద్దరు అరెస్ట్ 24 ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు కుట్ర నకిలీ లే అవుట్ ఏర్పాటు చేసి బౌండరీలు, రాళ్లు ఏర్పాటు

నిందితుల వద్ద నుంచి సంబంధిత భూమి, రిజిస్ట్రేషన్ పత్రాల నకలు కాపీలు స్వాధీనం

నకిలీ పత్రాలు సృష్టించి భూ కబ్జా ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారి గూడ సమీపంలో ప్రభుత్వానికి చెందిన నాలా భూమిని కబ్జా చేసి "నకిలీ లే అవు ట్" ఏర్పాటు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించడం జరిగిందన్నారు. విచారణలో నిందితులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్కడ బౌండరీలు,రాళ్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా మార్చినట్లు వెల్లడైంది. ఈ విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి వెళ్లడంతో నకిలీలే అవుట్‌లో ఏర్పాటు చేసిన బౌండరీలు, రాళ్లను తొలగించారు. నిందితుల వద్ద నుంచి సంబంధిత రిజిస్ట్రేషన్, లింక్ డాక్యుమెంట్ల నక లు కాపీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చే సి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు.మొలుగురి విజయ్ కుమార్ (48) రాజపోశమ్, ఖా నాపూర్, ఆదిలాబాద్, రాధ్రవని పరేష్ (48) దిలీప్, జిఎస్ ఎస్టేట్, ఎన్ఎచ్ రోడ్, ఆదిలాబాద్; ప్రస్తుత నివాసం మావల నిందితులను అదుపులోకి తీసుకొ న్నట్లు తెలిపారు. భూములు కొనుగోలు విషయంలో ప్రజలు అప్రమత్తతో



వ్యవహరించాలని సరైన పత్రాలను సరిచూసుకున్న తర్వాతనే కొనుగోలు చేయాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలన్‌పూర్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం







గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**నార్నూర్, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** నార్నూర్ మండలంలోని బాలన్‌పూర్ గ్రామంలో నూ తనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసి ఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు గుర్తించి, వాటిని స్థానిక స్థాయిలోనే పరిష్క రించేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. నూతన పంచాయతీ భవనాన్ని ప్రజల కు మెరుగైన సేవలు అందించేందుకు సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు.ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాం తాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. నూతన గ్రామ పం చాయతీ భవనం అందుబా టులోకి రావడంతో ప్రజలకు పాలన మరింత చేరువ కానుందని పేర్కొన్నారు స్థానిక సమస్యలను పంచాయతీ స్థాయిలోనే పరిష్కరించుకోవడానికి ఈ భవనం ఉప యోగపడుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి లో ప్రజలను భాగస్వాము లను చేస్తూ ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీవో పుల్లారావు, సర్పంచ్ ఆత్రం సంగీత, వివి ధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమఫలాలు అందేలాచర్యలు







**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, గ్రామపంచాయతీ భవనం ప్రారంభం**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)**అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆదిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.నార్నూర్ మండలం జామ్డ గ్రామంలో మంగ ళవారం ఆసిఫాబాద్ ఎమ్మె ల్యే కోవాలక్ష్మి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నూతనంగా నిర్మించి న గ్రామపంచాయతీభవనంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను లాంఛ నంగా ప్రారంభించారు.అనంతరం మరో లబ్ధి దారుడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షే మ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు, రహదారుల విద్యుత్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధా న్యత ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తు న్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి క లను సాకారం చేసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మె రుగుపరచడంతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకందో హదపడుతుందని తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో ప్రజలకు స్థానిక పాలన, ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అం దుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, హౌసింగ్ డీఈ షకీర్, ఏఈ రాకేష్, తహశీల్దార్ రాజలింగు, ఎంపీడీ వోకే. పుల్లారావు, సర్పంచ్ చందర్నావ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గణపతి నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

**జిల్లా వ్యాప్తంగా 500 మంది సిబ్బందితో ప్రత్యేక కార్యచరణ పట్టణంలో 4 క్లస్టర్లు, 11 సె క్టర్లు వారిగా విభజించి బందోబస్తు ఏర్పాటు**

**మూడు షిఫ్టుల్లో నిరంతరం గస్తీ తో పర్యవేక్షిస్తూ విధులుప్రతి క్లస్టర్ కు సీఐ స్థాయి అధికారి, సెక్టర్ కు ఎస్ఐ స్థాయి అధికారి నియామకం**

**400 సీసీ కెమెరాలతో నిఘా సాయంత్రం 5 - 12పుట్ పెట్రోలింగ్ ద్వారా పర్యవేక్షణ**

**జిల్లావ్యాప్తంగా 1200 పై చిలుకు గణపతి విగ్రహాల ప్రతిష్టాపన ప్రతి గణపతి మండపానికి జియోట్యాగ్**

**గణపతి నవరాత్రి ఉత్సవాలకు పోలీసు వ్యవస్థ పూర్తి సంసిద్ధం గణపతి మండప కమిటీ సభ్యులు పోలీసులు సూచిం చిన సూచనలు పాటించాలి**

**ప్రజలందరూ కలిసికట్టుగా ఉంటూ ఉత్సవాలను విజయవంతం చేద్దాం అధికారులకు దిశా నిర్దేశంచే సిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**






**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. 11 రో జులపాటు నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సంసిద్ధంగా ఉందని, గణపతి నవరాత్రి ఉత్స వాలకు పటిష్టమైన పోలీసు బందోబస్తును జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపా రు. ముందుగా జిల్లా ప్రజల కు వినాయక చవితి సంద ర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కలి సిమెలిసి ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రానున్న పండగలను ప్రశాంతమైనవా తావరణంలో నిర్వహిం చు కోవాలని పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా సిబ్బందికి గణపతి న వరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ, గణపతి మండప సభ్యులు, గణపతి ఉత్సవ కమిటీ స భ్యులు, పోలీసుల ద్వారా తెలియజేసిన సూచనలను తప్పకుండా పాటించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 500 మంది పోలీసు సిబ్బం దితో గణపతి నవరాత్రి ఉ త్సవాలకు బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రధానమైన ఆదిలాబాద్ పట్టణంలో క్లస్ట ర్లు, సెక్టార్లుగా విభజించి బం దోబస్తు పర్యవేక్షించిన ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్ పట్టణంలో ఆదిలాబాద్ వన్‌టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్ల పరిధిలో 4 క్లస్టర్లు, 11 సెక్టార్లుగా విభజించి బందోబస్తును రూపొందించినట్లు తెలిపారు. ఈ 11 సెక్టార్లలో ఉన్న ప్రాంతాలలోని గణపతి మండపాలను సిబ్బంది రెండు గ్రూపులుగా మూడు షిఫ్టుల్లో గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి క్లస్టర్ కి సీఐ స్థాయి అధికారి మరియు ప్రతి సెక్టార్‌కి ఎస్ఐ స్థాయి అధికారిని పర్యవేక్షించడానికి నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి గణపతి మండపాన్ని జియోట్యాగ్ చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ జిల్లా లో ఉన్నటువంటి నిమర్జనం ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి మొదటి రోజు నుండే బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో పలు సమస్యాత్మక ప్రాంతాలలో శాశ్వతంగా 11 రోజులపాటు పికెట్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గణపతి మండపాల వద్ద మండప నిర్వాహకు లు పోలీసు సూచించినటువంటి సూచనలను పాటించాలని తెలిపారు. సాయంత్రం ఐదు నుండి 12 గంటల వరకు రిజర్వ్ బృందంతో ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గణపతి నిమర్జనం ప్రదేశాలైనటు వంటి చాందా మరియు పెనుగంగా ప్రదేశాలలో మహిళా సిబ్బందిని కేటాయించి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సిసిటీవీ కెమెరాలను పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా బృందం పర్యవేక్షిస్తుందని, ప్రజలను రెచ్చగొట్టేటువంటి అసత్యాలను ప్రచారం చేసిన వారిపై మరియు వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిసురేంద్రరావు, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఎం వెంకట నర్సయ్య పట్టణ సిఐలు పాల్గొన్నారు.

## ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, వారి దంపతులు వినాయక చవితిని పురస్కరించు కొని 211 వినాయక విగ్రహాలను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజలందరూ పర్యావరణాన్ని రక్షించుకొని మట్టి విగ్రహాలనే వాడాలని అన్నారు. వినాయక చవితి సందర్భం గా ప్రజలందరూ విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, నాయకులు సిరాజుద్దీన్, కల్లెద భూమన్న, గ్రామస్తులు గ్రామస్ పాల్గొన్నారు.

## పూజల పేరుతో భయపెట్టి డబ్బులు వసూలు -- నకిలీ బాబా అరెస్టు

**బ్లాక్ మ్యాజిక్ పేరుతో కు టుంబ సభ్యులకు ప్రాణహాని ఉందంటూ భయపెట్టిన నిందితులు**

**పూజా సామగ్రి పేరుతో బాధితుడి నుంచి డబ్బులు వసూలు**

**భార్యాభర్తలను అరెస్ట్ చేసి న పోలీసులు**

**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**




**ఆదిలా బాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** ఆది లాబాద్ మా వాల పోలీస్ స్టేషన్ పరిధిలో పూజలు చేస్తే కుటుంబ సమస్యలు పరిష్కారమవు తాయని నమ్మించి, బ్లాక్ మ్యాజిక్ తొల గించకపోతే కుటుంబ సభ్యుల్లో ఒకరు చనిపోతారని భయపెట్టి డబ్బులు వసూలు చేసిన భార్యాభర్తలను అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాలు ఇలాఉన్నాయి. నిందితుడు సలీం సయ్యద్ పూజల ద్వారా కుటుంబసమస్యలు పరి ష్కరిస్తానని బాధితుడిని న మ్మించి ఇంటి వద్ద పూజలు నిర్వహించాడు. అనంతరం బంగారం, వెండి కొనుగోలు చేయించి, మరిన్ని పూజా సామగ్రి అవసరమని చెప్పి యవత్మాల్ కు తీసుకెళ్లాడు. అక్కడ భస్మం తదితర పూజా సామగ్రి పేరుతో రూ.81, 600 చెల్లింపజేశాడు. అనంతరం మరో రూ.1.32 లక్ష లు అవసరమని, పూజలు చేయకపోతే కుటుంబ సభ్యుడి ప్రాణా నికి ప్రమాదం జరుగుతుందని భయపెట్టాడు. నిందితుల మాటల పై అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులను ఆశ్రయించ గా, ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసి దర్యాప్తు చేప ట్టిన పోలీసులు నిందితుల ను అరెస్ట్ చేశారు. మూఢ నమ్మకాలను ఆసరాగా చే సుకుని ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేసే వ్య క్తుల పట్ల అప్రమత్తంగా ఉం డాలని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి సూచించారు. నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. ఎ1) సలీం స య్యద్ ఏ సలీం బషీర్ స య్యద్, ( 40) బషీర్, పెద్వాగ్ గ్రామం, వద్వా తా లూకా, సంగ్లీ జిల్లా, మహా రాష్ట్ర. ఎ2) సయ్యద్ షమా, ( 46) సలీం, పెద్వాగ్ గ్రామం, వద్వా తాలూకా, సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర. ప్రజలు మూఢనమ్మకాలను విశ్వసించవద్ద ని ఆదిలాబాద్ డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మావలా సీఐ బి డి ప్రేమ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాంద టి గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**అత్యవసర పరిస్థితుల్లో గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలి**

**ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలని సూచన**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)** గణపతి నిమజ్జన ఏర్పాట్ల లో భాగంగా చాంద టి వద్ద నిమజ్జన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎ స్ మంగళవారంసాయంత్రం పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో గజ ఈతగాళ్లు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగినంత సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూ చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదే శించారు. ఈ సందర్భం గా ప్రజలు ఆప్యాయతతో ఎస్పీకి గణపతి నిమజ్జన పూ జా కార్యక్రమాల అనంతరం ప్రసాదం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో ఆదిలాబాద్ డీఎ స్పీ ఎల్. జీవన్ రెడ్డి, రూరల్ ఎస్సై వి. విష్ణువర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బోథ్ నియోజకవర్గ బీఆర్ ఎస్ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక సమావేశం

**సెప్టెంబర్ 17న కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేయాలి**





**బోథ్, సెప్టెంబర్ 15,( ప్రజా జ్యోతి )** బోథ్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో మంగళ వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ బోథ్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సారథి, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2023 సెప్టెంబర్ 17 న ఎస్టీలకు 6 శాతం ఉన్న రిజర్వేషన్ ను 10 శాతానికి పెంచి మూడేళ్లు పూర్తి కావొ స్తున్న సందర్భంగా గిరిజనులకు అందజేసిన సెప్టెంబర్ 17వ తేదీన నియోజక వర్గంలోని అన్ని మండలాల్లోని అన్ని గ్రామాల్లో కేసీఆర్ కి ధ న్యవాదాలు తెలుపుతూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మా ట్లాడుతూ 500 కు పైగా జనాభా ఉన్న గిరిజన తాండాలు, గూడేలు, అవసాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి స్థానికులను సర్పంచులుగా చేసిన ఘనత కేసీఆర్ దన్నారు. గిరిజనులకు పాలన చేతిలో అందించి వారి ఆత్మగౌరవా నికి గుర్తింపు ఇచ్చార న్నారు. సతీష్ యాదవ్, ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహశీల్దార్ గణేష్ ,సర్పంచులు వివిధ శాఖల అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## తాంసి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఏ ఎంసి చైర్మన్ బోరంచు శ్రీకాం త్ రెడ్డి



**తాంసి, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి )** తాంసి మండల పరిషత్ కా ర్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆ దిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తాగునీరు, పా రిశుద్ధ్యం, వ్యవసాయ, వైద్యం, ప్రాథమిక విద్య,వివిధ సంక్షేమ శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతు న్న అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించి, అధికారులకు తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసిసిబి చైర్మన్ అడ్డి భోజరెడ్డి, ఆత్మ చైర్మన్ కొడాల నారాయణ, స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్, ఎంపీడీవో మోహన్ రెడ్డి,తహశీల్దార్ గణేష్ ,సర్పంచులు వివిధ శాఖల అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్**



**దండేపల్లి, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):** గిరిజనులు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా దండేపల్లి మండలంలోని లింగాపూర్, దమ్మన్నపేట, తానిమడుగు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. గ్రామాల వారీగా గిరిజనులు పలు ప్రధాన సమస్యలపై ఆయ నకు వినతిపత్రాలు అందజేశారు:ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామానికి చెందిన భూములను 22ఎ నిషేధిత జాబితాలో చేర్చారని, దానివల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని... వెంటనే ఆ జాబితా నుంచి తమ భూములను తొలగించాలని గ్రామ గిరిజనులు కోరారు. ఎన్నో ఏళ్ల నుంచి తాముసాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను అటవీ శాఖ అధికారులు బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నా రని దమ్మన్నపేట ప్రజలు ఫిర్యాదు చేశారు. తమ గ్రామానికి సరైన రోడ్డు వసతి లేక రవాణా పరంగా నరకం చూస్తున్నామని, వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని తానిమడు గు గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. అనంతరం హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ... గిరిజనులు తెలిపిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు రఘునాథ్ వెరబెల్లి, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావుతో పాటు రెవెన్యూ, ఫారెస్ట్, మండల పరిషత్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ జి పిఆర్ ఎస్ శిక్షణ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

ప్రతీ నాయకుడు పాల్గొని విజయవంతం చేయాలి

డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ పిలుపు

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15,(ప్రజా జ్యోతి)** ఆర్ జి పిఆర్ఎస్ శిక్షణ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహే ష్ కుమార్ గౌడ్ హాజరు కానున్నారని, ఈ శిక్షణ కార్య క్రమాలలో పాల్గొనేందుకు ఆహ్వానించిన ప్రతి ఒక్కనా యకుడు హాజరుకావాలని డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ కోరారు.ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ నెల 17 న ఇచ్చోడ మండల కేంద్రంలోని కుంట గంగారెడ్డి గార్డెన్‌లో నిర్వ హించనున్న బోథ్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచు ల ఏఐసీసీ ఆర్ జి పి ఆర్ ఎస్ శిక్షణ కార్యక్రమం (దిశా నిర్దేశం)పై డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ వివరించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు.బోథ్ నియోజక వర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ప్రజా ప్ర తినిధులు, మండల స్థాయి నాయకులు, పార్టీ నాయకు లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆర్ జి పి ఆర్ ఎస్ శిక్షణ కార్యక్రమాన్ని వి జయ వంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవసరమైన దిశా నిర్దేశం అందించడం లో ఈ శిక్షణ కార్యక్రమం కీలకమని పేర్కొ న్నారు.

**ఘనంగా అఖిల భారత మ హిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం**

ప్రెస్ మీట్ అనంతరం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో అఖిల భారత మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవాన్ని పు రస్కరించుకుని వేడుకలు నిర్వహించి, మహిళా కాంగ్రెస్ నాయకులకు శాలువాలు సన్మానించి, స్వీట్లు తిని పిస్తూ మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు.మహిళల రాజకీయ, సామాజిక సాధి కారత కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు. మ హిళా కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలో పేతం చేసి, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో చురుకైన భాగస్వాములుగా చేయాల నిపిలుపునిచ్చారు ఈ కా ర్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, టౌ న్ ప్రెసిడెంట్ కిజార్ పాషా , మహిళా కాంగ్రెస్ నాయకు రాలు అన్నపూర్ణ, మంచికంటి ఆశమ్మ, ఓబీసీ అధ్యక్షులు అంబంటి అశోక్, డిసిసి ఆఫీస్ ఇన్చార్జ్ బెజ్జంకి అని ల్, డిసిసి ప్రధాన కార్యదర్శి గొలి సంజయ్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ నాగేష్, జిల్లా కాం గ్రెస్ జనరల్ సెక్రెటరీ మందా కిని, షబానా, ఎస్సీ డిపార్ట్ మెంట్ చైర్మన్ పరమేశ్వర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్, వాడు ప్రెసిడెంట్లు రాదే శ్యామ్, పూసం ప్రభాకర్, తదితర కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

## శ్రీరామ్ సేన గణేష్ మండల్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** అదిలా బాద్ పట్టణంలోని శ్రీరాం కాలనీకాల నీలో శ్రీరా మ్ సేన గణేష్ మండ ల్ ఆధ్వర్యంలో వినా యక చవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా హిందూ బంధువు లందరికీ వినాయక చవితి శు భాకాంక్షలు తెలియజే



శారు. ఈ వేడుకలలో భాగంగా గణపతి విగ్రహ దాతలుగా సరిత – ప్రేమ్ దంపతులు వ్యవహరిస్తుండగా, అన్నదాతలుగా సోమవార్ లయశ్రీ సాయికిరణ్ దంపతులు విరాళం అందించి నట్లు పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని తేదీ: 20-09-2026 ఆదివారం నిర్వహిస్తున్నామని,ఈ ఆధ్యాత్మిక మరియు అన్నదాన కార్యక్రమంలో భక్తులందరూ విశేష సంఖ్యలో పాల్గొని, శ్రీ వరసిద్ధి వినాయకుని కృపాకటాక్షాలు పొందాలని శ్రీరామ్ సేన గణేష్ మండల్ నిర్వాహకులు కోరారు.

## ఖానాపూర్ లో ఘనంగా గణనాధుల కొలువు



**ఖానాపూర్ సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి)** ప్రతి ఏటా జరిగే వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో ఘనంగా గణనాథులు కొలువు తీరారు మండలంలోని పలు గ్రామా ల్లో తీరక్క రీతున మండపాలు ఏర్పాటు చేసి రకరకాల గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో నవరాత్రులు జరుపుకోవడం ప్రారంభించారు ఈ సందర్భంగా కొండపాలను రంగురంగుల వెలుగుల్లో పూలతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసుకున్నారు ఖానాపూర్ పట్టణంలో యువజన కుల పట్టణంలోని వాడల్లో పోటాపోటీగా గణనాథులు మండపాలు ఏర్పాటు చేసి దారి పొడుగునా రాత్రిపూట రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించి శోభాయ మానంగా పట్టణాన్ని తీర్చిదిద్దారు శ్రీరామ్ నగర్ సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ శాంతినగర్ గాంధీనగర్ సుభాష్ నగర్ రాజీవ్ నగర్ విద్యానగర్లతోపాటు పలువాడల్లో బాల గణేష్ లను మున్నూరు కాపు పద్మశాలి విశ్వబ్రాహ్మణ బజరంగ్ దళ్ గణపతుల తీరున కొత్తగా ఏర్పడిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సైతం గణపతి ఉత్సవాలను ఘనంగా సోమవారం రాత్రి సంప్రదాయ సిద్ధంగా ప్రారంభించారు 11 రోజులపాటు పోటాపోటీగా ఆయా నగర్లో ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చన ముగ్గుల ఆటపాటల సంస్కృత కార్యక్రమాల పోటీలు నిర్వహించి రకరకాల నైవేద్యాలు అన్నదానాలతో భజనలతో నిర్వహించనున్నారు ఈ సందర్భంగా 11 రోజులకు పాటు నిర్వహించే గణపతి మండపాల్లో శాంతి భద్రతల దృశ్య ఖానాపూర్ సీఐ సత్యనారాయణ ఎస్సై రాహుల్ గైక్వాడ్ రెండవ ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పర్యవేక్షించ నున్నారు పవిత్ర ఉత్తరవాహి ని గోదావరి తీరం గోదావరి తీరంలో గణపతులను మూడవ రోజున నుండే నిమజ్జనం చేయనున్న దృశ్య మున్సిపల్ శాఖ అధికారులు రెవెన్యూ మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు

## మట్టి వినాయకులను పూజిద్దాం.పర్యావర ణాన్ని కాపాడుదాం కాలుష్యాన్ని పరిరక్షించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా

కాగజ్నగర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేసిన ఉపాధ్యాయులు ఎస్.ఏ ఎస్.ఎస్ (జియుపిఎస్) రవీంద్ర నగర్ నంబర్ 2, లియోన్ రతన్ గైన్

**సెప్టెంబర్15,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి ప్రతినిధి: కబీర్ అహ్మద్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలనికి చెందిన ఎస్.ఏ, ఎస్ఎస్ (జియుపిఎస్) రవీంద్ర నగర్ నంబర్:2 ఉపాధ్యాయులు లియోన్ రతన్ గైన్ మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని అట్టి సందర్భంలో కాగజ్నగర్ (కొత్తపేట) లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మట్టి తో తయారుచేసిన వినాయకుల విగ్రహా లను పంపిణీ చేశారు. అనంతరం లియోన్ రతన్ గైన్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి పర్యావర ణా న్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపు కోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి వినాయకులను ప్రతి ష్ఠించి పూజించాలని లియాన్ రతన్ గైన్ సూచించారు.మట్టి వినాయకుల వినియోగంతో పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కాగజ్నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ చేశారు.మట్టి వినాయకుల ప్రాధాన్య తను ప్రజలకు వివరించి విశ్లేషించి క్రుప్తకరించి అవగాహన కల్పిం చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాల



వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా ప్రకృతికి అనుకూలమైన మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని లియోన్ రతన్ గైన్ సూచించారు. మట్టి వినాయకుడి ప్రతిష్ఠాపన అనేది కేవలం పూజా విధానం మాత్రమే కాదని, మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించే బాధ్యతలో భాగమని అన్నారు.మట్టి వినాయకుల పంపిణీ ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొ న్నారు. అనంతరం భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లియోన్ రతన్ గైన్ తోపాటు భక్తులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందించాలి



అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరాలి

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**మంచిర్యాల, 15,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** గిరిజన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ. భాస్కర్, అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, బెల్లంపల్లి సబ్‌కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, కమిషన్ డైరెక్టర్ కళ్యాణ్, ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, ఏపీవో వసంత్‌రావుతో కలిసి మంగళవారం వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి వాటి ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని అన్నారు. గిరిజన ప్రజలకు మౌలిక వసతులు, విద్య, వైద్యం, విద్యుత్, సాగునీరు, తాగునీరు, ఉపాధి, భద్రత తదితర సదుపాయాలు సమర్థవంతంగా అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అటవీ శాఖ పరిధిలో గిరిజనుల హక్కులు, అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు అందుతున్న సౌకర్యాలు, అటవీ ఆధారిత జీవనోపాధి, గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించిన ఆయన గిరిజనుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా, వారి హక్కులను



పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితి, గిరిజన ప్రజల భద్రత, వారి నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్లలో గిరిజనుల సమస్యలపై స్పందన, మహిళలు, బాలల రక్షణ, గిరిజనుల హక్కులకు సంబంధించిన అంశాలపై పోలీస్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీస్ శాఖ దృష్టికి తీసుకువచ్చేలా అనుకూల వాతావరణం కల్పించాలని, వారి ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి చట్టపరంగా పరిష్కరించాలని అన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, గిరిజనులపై దాడులు, వారి హక్కులకు భంగం కలిగించే ఘటనల విషయంలో పోలీస్ శాఖ తక్షణమే స్పందించాలని ఆదేశించారు. గిరిజన ఆవాసాలు, తండాలు, గిరిజన గ్రామాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితి, కొత్త విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యుత్ అంతరాయాల సమస్యలపై సమీక్షించి సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, నీటి వనరుల వినియోగం తదితర అంశాలపై సమీక్షించి గిరిజన రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయ ఆధారిత జీవనోపాధిని బలోపేతం చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు, వైద్య సిబ్బంది అందుబాటు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, టీకాలు, పోషకాహారం, అత్యవసర వైద్య సేవలపై వివరాలు తెలుసుకుని దూర ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు విద్యా అవకాశాలను మెరుగుపరచాలని, వసతి సౌకర్యాలు కల్పించాలని, ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించాలని, నైపుణ్యాభివృద్ధి ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల




ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచించాయు. అర్హులైన గిరిజన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల నుంచి ఎలాంటి కారణంతోనూ దూరం కాకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, సాగునీరు, రహదారులు, గృహ వసతి, ఉపాధి, మౌలిక వసతులు, శాంతిభద్రతలు, సామాజిక భద్రత అంశాల్లో గిరిజనులకు అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వం షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం రూపొందించిన పథకాలు ప్రతి అర్హత కలిగిన గిరిజన కుటుంబానికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి శాఖల వారీగా పరిష్కార మార్గాలను రూపొందించాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసే సమయంలో స్థానిక ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని అన్నారు. శాఖల మధ్య సమన్వయాన్ని పెంచి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. షెడ్యూల్డ్ తెగల ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చూడటం సంబంధిత శాఖల బాధ్యత అని స్పష్టం చేశారు. గిరిజనుల భూమి, జీవనోపాధి, విద్య, ఆరోగ్యం, ఉపాధి, భద్రత వంటి అంశాల్లో సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత శాఖలు వేగంగా స్పందించాలని, గిరిజన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్, అటవీ, విద్యుత్, నీటిపారుదల, వైద్యారోగ్య, గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తీవ్రరూపం అవుతున్న 22ఏ

**హైదరాబాద్ :** తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే

## పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య

**హైదరాబాద్ :** కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.